# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 03, ఆగస్టు 2023 | 16 పేజీలు


## కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలం



2వ పేజీలో...

# వరదనీటిలో కొట్టుకుపోయిన చెక్‌డ్యాంలు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** పూర్వకాలం రాజుల సొమ్ము రాళ్లపాలు.. అని పెద్దలు అనేవారు. ప్రస్తుత తరుణంలో పాలక ప్రభుత్వాలు కాంట్రాక్టర్ల చేతిలో పనులు పెట్టి ప్రజల సొమ్మును పర్సెంటేజీల రూపంలో ఇప్పటి నాయకులు, అధికారులు పంచుకుంటున్నారు. భీడు భూములను సస్యశామలం చేయడానికి, రైతుల కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మానేరు వాగుపై అవకాశం ఉన్న ప్రతిచోట తెలంగాణ ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గంలో 8చెక్‌డ్యాంలు, మంథని నియోజకవర్గంలో 5చెక్‌డ్యాంలు, మానకొండూర్ నియోజకవర్గంలో నాలుగు చెక్‌డ్యాంలు, పెద్దపల్లి నియోజకవర్గంలో 2 చెక్‌డ్యాంలు 2016 నుండి 2019 వరకు 80కోట్ల రూపాయల ప్రభుత్వం ధనంతో టెండర్లు పిలిచి కాంట్రాక్టులు ఇచ్చారు.

2 లో..



**రూ. 80 కోట్ల ప్రభుత్వ ధనం నష్టం**



# మినీ స్టేడియం పనులను త్వరగా పూర్తి చేయాలి

**ఆర్చ్, ఇండోర్, ట్రాక్ వర్క్స్, వేగంగా జరిగేలా ప్రత్యేక దృష్టిసారించాలి**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**వేములవాడ, ప్రభాతవార్త :** మినీ స్టేడియం పనులను మిషన్ మోడల్‌లోజరిగేందుకు గట్టి ఫోకస్ పెట్టి త్వరితగతిన క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం వేములవాడ పట్టణంలో 5 కోట్లతో అయ్యప్ప దేవాలయం సమీపంలో నిర్మిస్తున్న మినీ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

2 లో..

# ప్రతి పల్లె పచ్చగా ఉండాలి

**విరివిగా మొక్కలు నాటాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి పల్లెలో మొక్కలు నాటి పచ్చదనంతో కళకళలాడాలన్నారు. ప్రతి పల్లె పచ్చగా ఉండటం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని దానికి అనుగుణంగా జిల్లాలో హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు వివిధ శాఖలకు చెందిన అధికారులు పక్కా ప్రణాళికతో పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.



2వ పేజీలో...

# పక్కా అంచనాలు సిద్ధం చేయాలి




**రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద నష్టాలను తీర్చడానికి రూ. 500 కోట్లు విడుదల**

**రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన రోడ్లు, కాలువలు, చెరువులు, కెనాల్, పంట నష్టాలపై పక్కాగా అంచనాలను సిద్ధం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.

2 లో..

# ప్రతి పల్లె పచ్చగా ఉండాలి

మొదటి పేజి తురువాయి..

బుధవారం రోజున జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో ఎన్‌ఎచ్-63 నేషనల్ హైవే జగిత్యాల పొలాస వద్ద హరితహారం కార్యక్రమంలో మల్టీలేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. వాటి సంరక్షణపై కలెక్టర్ మాట్లాడుతూ మల్టీలేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్ 800 మొక్కలు వర్క్ ఐడి తీసుకోగా ఇందులో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని 2023-24 జగిత్యాల జిల్లా హరితహారం టార్గెట్ 21 లక్షల మొక్కలు నాటాలని నిర్దేశించిన మేరకు ప్రభుత్వ అదికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతోనే విజయవంతంగా కొనసాగుతుందని ఇప్పటి వరకు 90 శాతం పూర్తి చేయడం జరిగిందని మిగితా 10 శాతం ఆగస్టు 15వరకు పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులకు దిశ నిర్దేశం చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా పూల మొక్కలు గన్నేరు. బోగాన్, వెలియా, టెకోమా,



అడవి, తంగేడు, బాటిల్ బ్రష్ మొదటి వరుసలో నాటడం జరిగిందని రెండో వరుసలో నీడనిచ్చే చెట్లు ఫారెస్ట్ ప్లాంటేషన్ చెట్లు నాటుతున్నట్లు వివరించారు. అనంతరం కలెక్టర్ ధర్మపురి మండలం నర్స య్యాపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, డిఆర్డీఏ పిడి జగిత్యాల లక్ష్మినారాయణ, జెడ్పిటిసి ఎంపిపి, ఎంపివో, ఎపివో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పక్కా అంచనాలు సిద్ధం చేయాలి

మొదటి పేజి తురువాయి..

బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో భారీ వర్షాలు, వరద నష్టంపై ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన వాటికీ మరమ్మత్తులకు 500 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్రంలో గతంలో కురిసిన వర్షాల కంటే ఈసారి కురిసిన వర్షాపాతం తక్కువగా ఉన్నప్పటికి ఒకే ప్రాంతంలో కుండపోతగా భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసాయన్నారు. గురువారం నుండి మరో రెండు రోజులు కూడా వార్షలు కురిసే అవకాశం ఉండడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయ పరుచుకొని జిల్లాలోని ప్రతినియోజక వర్గం వారిగా ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లకు ఎర్పడిన నష్టాలకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని, నష్టంపై అంచనాలను సిద్ధం చేసి అసెంబ్లీ సమావేశాలలోగా ప్రభుత్వానికి నివేదికను పంపిచాలని సూచించారు. వరదలతో వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా పంటపొలాల్లోకి ఇసుక వచ్చి చేరడంతోఓ తీవ్రంగా పంట పొలాలకు నష్టం వాటిల్లిందని, పంటపోలాలను తీరిగి వ్యవసాయానికి అనుకులంగా మార్చేలా పంటపోలాల్లోకి చేరిన ఇసుకను ఉపాదికూలీల ద్వారా తొలగించేలా ప్రభుత్వానికి అనుమతికి ప్రతిపాదనలు పంపించాలని డిఆర్డిఓను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 3945 ఎకరాల్లో వరి, 788 ఎకరాల్లో పత్తి, 31 ఎకరాలో మొక్కజొన్న, 6 ఎకరాల్లో కూరగాయల తోటలు నష్టపోయాయన్నారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు అప్రమత్తంగా వ్యవహరించి అవసరమైన మందులతో సిద్ధంగా ఉండాలని సూచించారు. వర్షాలు, వరదలతో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే సహాయక చర్యలను ప్రారంభించి ప్రజలకు బరోసాను కలిగించాలని అన్నారు. ఇప్పటి వరకు మానేరు ప్రమాదస్థాయికి చేరుకోలేదని, మోయతుమ్మెద వాగు నుండి మానేరులోకి వస్తున్న లక్ష టీఎంసీ వరదను దిగువకు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. దెబ్బతిన్న ఇన్టెక్ వాల్స్, కల్వర్టులు, మత్తడులను పునరద్దరించడానికి కావాల్సిన నిధుల కొరకు అంచనాలు సిద్దం చేయాలని, పునరుద్దరణ పనులను వేగవంతం చేయాలని, వర్షాలు ఇంకా పడే అవకాశం ఉండడంతో పాడయిన రోడ్లను తాత్కాలికంగా మరమ్మత్తులు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు అనుమతించిన ఇరిగేషన్, రోడ్లు, ఇతర






పనులపై సంబంధిత అధికారులు, గుత్తేదారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించాలని, పనుల్లో అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడా మంచినీరు, విద్యుత్ సరఫరాల్లో అంతరాయం కలుగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన జిల్లాలో ఎక్కడ విద్యుత్‌కు అంతరాయం కలుగకుండా చూసిన విద్యుత్ శాఖ అధికారులను మంత్రి అభినందనలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి మాట్లాడుతూ.. వర్షాలు, వరదలతో జిల్లాలో శాశ్వత, పాక్షిక నష్టం వాటిల్లిందని, ఎర్పడిన నష్టాన్ని గుత్తేదారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇతర శాఖల అధికారులతో సమీక్షించడం జరుగుతుందని తెలియజేశారు. దెబ్బతిన్న కల్వర్ట్, కెనాల్ రీడిజైనింగ్ కొరకు పక్కా ప్రతిపాదనలు సిద్దం చేయడం జరుగుతుందని, పంటపొలాల్లోకి చేరిన ఇసుక మేటను తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవడవం జరుగుతుందని తెలిపారు. నత్తనడకన పనులు సాగకుండా కాంట్రాక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, పనుల జప్యానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, చోప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్యే వొడితల సతీష్‌బాబు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, సిపి సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లోకల్ బాడీస్, నగర మేయర్ వై. సునీల్‌రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, కరీంనగర్ ఆర్డిఓ కే. మహేష్, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియం పనులను మిషన్ మోడ్‌లో కల్లా పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..

బుధవారం వేములవాడ పట్టణంలో 5 కోట్లతో అయ్యప్ప దేవాలయం సమీపంలో నిర్మిస్తున్న మినీ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనులను వేగంగా చేపట్టేందుకు టిఆఎస్‌ఈడబ్ల్యుఐడీసీ ఈఈ విరూపాక్ష, సహాయ ఇంజనీర్ శ్రీకాంత్‌లను ఆదేశించారు. ఇప్పటికే మినీ స్టేడియంలో ఉన్న నిర్మాణాల ప్రగతిని



పరిశీలించారు. క్రికెట్ గ్రౌండ్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, ఫుట్‌బాల్ లాంటి క్రీడా కోర్టులను సిద్దం చేయాలన్నారు. డార్మెటరీల నిర్మాణం చేపట్టాలన్నారు. ఇండోర్ స్పోర్ట్స్ కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్చ్, ఇండోర్, ట్రాక్ వర్క్ ్స వేగంగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్టేడియం లోపల 6 సింథటిక్ ట్రాక్‌లు సిద్దం చేసే పనులకు ఆర్డర్ ఇవ్వాలన్నారు. రాత్రిపూట కూడా ఆడుకునేలా హైమాస్ లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. సమీపంలోని ప్రధాన రహదారిని కలిసేలా రోడ్డు నిర్మాణం మున్సిపల్ ఆధ్వర్యంలో చేపడతానని చెప్పారు. ప్రహరీని ఆనుకుని, రోడ్డు మార్గం వెంబడి గ్రీనరీ, లాండ్ స్కేపింగ్ ఏర్పాటు చేయాలన్నారు. క్రీడా నేపథ్యంలో ప్రవేశమార్గం ఆర్చ్‌ను ఆకర్షణీయంగా నిర్మించాలని చెప్పారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలం

మొదటి పేజి తురువాయి..

**- ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి ఎగువ మానేరుకు కూడా నీటి విడుదల**

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాకముందు నీటి కోసం జిల్లాల మధ్య నీటి యుద్ధాలు జరిగేవని, నేడు స్వరాష్ట్రంలో కాళ్వేరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ సస్య శ్యామలం అయిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. లోయర్ మానేర్ జలాశయం నుండి కాకతీయ కాలువ ద్వారా దిగువకు రాష్ట్ర ప్రణాళిక సంగం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి మంత్రి గంగుల కమలాకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మనేరు నుండి దిగువకు 9 లక్షల ఎకరాల సాగుభూమి కోసం నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు. రైతుల నుండి డిమాండ్ తక్కువగా ఉన్నందున కాకతీయ కాలువ ద్వారా ప్రస్తుతం 2 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని, అవసరం అయితే పెంచుతామని అన్నారు. ఈ కాలువ ద్వారా నీరు వరంగల్ జల్లా మీదుగా సూర్యాపేట వరకు వెళ్లనున్నయని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి ఎగువ మానేరుకు కూడా డిమాండ్ మేరకు నీటిని విడుదల చేస్తామని అన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వం రైతులకు నమ్మకాన్ని కల్గిస్తుంది

**- మంత్రి గంగుల కమలాకర్ రావు,**

**ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కమార్**

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం రైతులకు నమ్మకాన్ని ధైర్యాన్ని కల్గిస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ రాష్ట్రప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయిని పల్లి వినోద్ కమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం లోయర్ మానేరు డ్యానేరు జలాశయం నుండి కాకతీయ కాలువ ద్వారా దిగువ ఆయకట్టుకు నీటీని విడుదల చేసిన అనంతరం విలేకులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు తాగునీటీకి గొంతు ఎండుతుండేదని, కాలువల్లో చెట్లు మొలిచినాయని తెలిపారు. గ్రామాలు, జిల్లాల మద్యన నీటీయుద్దాలు జరిగేవని గుర్తుచేశారు. గత కాంగ్రెస్, టీడీపీ పాలనలో ప్రాజెక్టుల పనులు నత్తనడకన జరిగాయని, సూర్యపేట రైతులు సాగునీటిని చూడలేదన్నారు. గతంలో ఆరుతడి పంటలకు మాత్రమే నీరు యిచ్చేవారని, ఇప్పుడు వరి పంటలకు నీరు యిస్తున్నామని తెలిపారు. తెలంగాణ వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి ఎస్సా రెస్పీ, మిడ్ మానేరు, ఎల్‌యండి జలాశయాల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తున్నామని తెలిపారు. కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాల్లోని ఆయకట్టుకు సైతం సాగు నీరు అందించామని, గతంలో ఎన్నడులేని విదంగా రాష్ట్రంలో సూర్యపేట జిల్లాలో అత్యదిక ధాన్యం పండిందని అన్నారు. కేసీఆర్ పాలనలో కోటీ టన్నులధాన్యం పంటపండడం శుభ పరిణామమని వారు తెలిపారు. కాళేశ్వరం లేకుంటే పరిస్దితి ఎలా ఉండేదోఆలోచించుకోవాలని సూచించారు. వర్షాలు పడకున్నా కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటీని తీసుకొచ్చి సూర్యపేట జిల్లాలో చివరి ఆయకట్టు వరకు నీరు ఇస్తమన్నారు. కేసీఆర్ సూచన మేరకు దిగువకు నీటిని విడుదల చేశామని, త్వరలోనే ఎల్‌యండీ ఎగువ ప్రాంతానికి సైతం నీటిని ఇస్తామని తెలిపారు. రైతుల డిమాండ్ మేరకు సాగునీటి విడుదల ఉంటుందన్నారు. ఎల్ యం డీ దిగువకు 2వేల క్యూసెక్కుల వరకు నీటీనిఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ జివి రాంకిషన్ రావు, ఎస్ ఈ శివకుమార్, ఈఈనాగభూషణం, ఏఈలు వంశీ, కాళిదాసు, కార్పోరేటర్లు నాయకులు పాల్గోన్నారు.



# భూమి కోసం తల్లిని చంపిన కసాయి కొడుకు

తిమ్మాపూర్,ప్రభాత వార్త: తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందినతమ్మలవేన కనకవ్వ (58)కి ముగ్గురు కూతుళ్లు, కమారుడు వినోద్ ఉన్నాడు. భర్త చనిపోవడంతో పిల్లలకు అన్ని తానై పెం చింది. ఇద్దరు కూతుళ్ల, కొడుకుకు పెళ్లి చేసింది.తన భర్త తరపున తనకు వచ్చిన ఎకరం భూమిని తన కొడుకు పేరిట రిజిస్ట్రేషన్ కూడా చేసింది.తన తల్లిగారి తరుపున వచ్చిన



రెండెకరాల్లో వ్యవసాయం చేసుకుంటూ చిన్న కూతురుతో కలిసి ఉంటుంది.ఆ రెండెకరాలపై కన్నేసిన కొడుకు.. తండ్రితరుపున వచ్చిన ఎకరం భూమి తీసుకున్న కొడుకు వినోద్, కనకవ్వ తల్లిగారు ఇచ్చిన భూమి కూడా తనకే కావాలని డిమాండ్ చేస్తున్నాడు. ఈ విషయమై రెండేళ్లుగా గొడవ పడుతున్నాడు. అయితే ఈ భూమి కూతుళ్లకు ఇస్తుందన్న అనుమానంతో గతేడాది పంటసాగు చేయ కుండా అడ్డుకు న్నాడు. అయినా తల్లి భూమి రిజిస్ట్రేషన్ చేయక పోవ డంతో..ఈ ఏడాది బలవం తంగా భూమిని లాక్కొని, కౌలుకు ఇచ్చాడు.ఈ విషయంలో కూడా గొడవలు జరుగు తున్నాయి.ఇటీవల కురిసిన వర్షాలకు వరద పోటెత్తడంతో జంగంపల్లి శివారులో ఉన్న భూమిలో గండ్లు పడ్డాయి.దీంతో వాటిని పూడ్చేందుకు వినోద్ బుధవారం ఉదయం వెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న కనకవ్వ కూడా పొలం వద్దకు వెళ్లింది.తన భూమిలో ఎందుకు సాగుచేస్తున్నావని అడిగింది.ఈ విషయంలో ఇద్దరి మధ్య మాటమాట పెరిగింది. ఆవేశానికి లోనైన వినోద్ తన చేతిలో ఉన్న పారతో తల్లి తలపై కొట్టాడు.దీంతో కనకవ్వ అక్కడే కుప్పకూలి మృతి చెందింది. కూతుళ్ల ఇచ్చిన సమాచారం మేరకు ఎల్ఎండీ, గన్నేరువరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని

## అనుమానస్పదంగా బంజారావాసి మృతి

**-కేసు నమోదు చేసిన పోలీసులు**

**-సుమారు గంటన్నర పాటు శవంతో రోడ్డుపై ధర్నా**

మల్లాపూర్ – ప్రభాతవార్త : అనుమానస్పదంగా మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాళ్ళోకి వెళితే...మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామ తండాకు చెందిన గుగ్లావత్ హరి నాయక్(47) అనే వ్యక్తి రాయికల్‌కు చెందిన ఇషాక్ అనే వ్యక్తి దగ్గర గత 3 సం.ల నుండి పనిచేస్తున్న క్రమంలో ఉదయం ఆకస్మాత్తుగా శవాన్ని బైక్‌పై వాల్గొండ గ్రామానికి తీసుకువచ్చి ఇంటి ముందు వేసి పరారైపోయాడు.ఇట్టి ఘటనతో దిగ్భ్రాంతి చెందిన మృతుని కుటుంబ సభ్యులు వాల్గొండ గ్రామంలోని రహదారిపై మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. సమాచారం అందుకున్న మల్లాపూర్ ఎస్సై నవీన్‌కుమార్ ఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకుని శాంతింప జేయడానికి ప్రయత్నించగా కోపాద్రికులైన మృతుని కుటుంబ సభ్యులు మృతదేహంతో మల్లాపూర్‌కు బయల్దేరగా మల్లాపూర్ ప్రారంభంలో మెట్‌పల్లి సిఐ పోలీస్ సిబ్బందితో మృతుని కుటుంబ సభ్యులను అడ్డుకుని శాంతింపజేసి నిందితుడిని పట్టుకుని నిజానిజాలు తెలుసుకుంటామని హామి ఇచ్చి చట్టం ముందు అందరూ సమానమేనని తెలిపి రోడ్డుపై ఇలా ధర్నా చేయడం సరైన పద్ధతి కాదని వివరించారు. కాగా మల్లాపూర్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వాల్గొండ గ్రామానికి చెందిన హరినాయక్ రాయికల్ గ్రామానికి చెందిన ఇసాక్ దగ్గర గత మూడు సం.ల నుండి పనిచేయుచుండగా ఈ క్రమంలో గొర్రెపల్లి గోదావరి నది వద్ద చేపలు పడుతుండగా సుమారు ఉదయం నాలుగు గంటల సమయంలో గుండెపోటుతో అవస్తకు



గురవ్వగా హరినాయక్‌ను స్థానికులు ఇషాక్, కల్లెడ రాజేందర్ ఇద్దరు కలిసి హాస్పిటల్‌కు తరలించే క్రమంలో మృతి చెందగా మృతదేహాన్ని బైక్‌పై తీసుకవచ్చి వాల్గొండ గ్రామంలో ఇంటి ముందు వదిలి వెళ్ళినట్లు తెలిపారు. కాగా హరినాయక్ మృతి పట్ల అనుమానం వ్యక్తం చేసిన అతని కొడుకు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ వాహబ్ మృతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఎండి.వాహబ్ తన స్వగృహంతో బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆయన కుటుంబ సభ్యులను పలు పార్టీలకు చెందిన నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## వృత్తులు వేరైనా బీసీలమంతా ఒక్కటే

కమాన్‌పూర్-ప్రభాతవార్త



వృత్తులు వేరైనా బీసీలమంతా ఒక్కటేనని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ అన్నారు.కమాన్‌పూర్ మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో బీసీ సంక్షేమ సంఘం కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు పొన్నం నవీన్ ఆధ్వర్యంలో అఖిల భారత జాతీయ ఓబీసి ఎనిమిదో మహాసభ గోడ పత్రికను బీసీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్‌మాట్లాడుతూ బీసీల చలో తిరుపతి అఖిల భారత జాతీయ ఓబీసీ ఎనిమిదో మహాసభను ఎస్.వి యూనివర్సిటీ స్టేడియం తిరుపతి నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని పెద్ద ఎత్తున బీసీ సోదర సోదరీమణులు అన్ని వర్గాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మచ్చ గిరి,రాము,రంగు సత్యనారాయణ,జంగపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికునికి ఆర్థికసహాయం

రామగిరి-ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగెపల్లి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు పొన్నం శ్రీనివాస్ గత కొద్దిరోజుల క్రితం తాడిచెట్టుపై నుండి అదుపుతప్పి కిందపడగా అతనికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం తెలుసుకున్న సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కే వీరస్వామి బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి బుర్ర వెంకటేశం ఐఎఎస్ గారికి తెలియజేశారు.వెంటనే వారు స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం 15వేల రూపాయల చెక్కును మంజూరు చేశారు.ఆ చెక్కును బుధవారం రోజు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లందుల పరశురాములు జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్,జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రాజు ఆధ్వర్యంలో బాధితునికి అందించారు.చెక్కు రావడానికి కృషి చేసినటువంటి బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి గారికి తాడి కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గారికి తదితరులకు బాధితుడు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బుర్ర పరశురాం,కేసరి రాజ్‌కుమార్,ముత్యం లక్ష్మణ్,వేగోళం రాజయ్య,వేగోళం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఎలిగేడు,ప్రభాతవార్త : అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అరుణ శ్రీ అన్నారు.బుధవారం ఎలిగేడు,నర్సాపూర్ గ్రామాల్లో పర్యటించారు. భారీ వర్షాలు కారణంగా గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్ ను దోమలు వృద్ధి చెందకుండా దోమల మందులు పిచికారి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక వహించాలన్నారు. అనంతరం నర్సాపూర్ పల్లె ప్రకృతి వనాలు ప్లాంటేషన్ స్మశాన వాటికలను పరిశీలించారు. వీరి వెంట డిపిఓ చంద్రమౌళి,జిల్లా ఫారెస్ట్ అధికారి శివయ్య,ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఎంపిఓ అనిల్‌రెడ్డి,సర్పంచులు సింధుజ,తంగేళ్ల స్వప్న,ఉపసర్పంచ్ కె.వెంకటేశ్వరరావు,ఏపిఓ సదానందంతో పాటు గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## ధర్మపురిలో చోరీ

**-నగలు,నగదు అపహరణ**

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంలోని ఓ రిటైర్డ్ ఉపాధ్యాయుడైన సంగనబట్ల రామకృష్ణయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి నగలు,కొంత నగదును ఎత్తుకెళ్లారు.వివరాలు ఇలా ఉన్నాయి. రామకృష్ణయ్య కొద్దిరోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి దైవ దర్శనం కోసం తిరుపతికి వెళ్లారు.ఇంటికి తాళం ఉన్న విషయాన్ని గమనించిన దుండగులు తాళాన్ని పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న ఒక తులం బంగారంతో పాటు,రూ.12 వేలు నగదును ఎత్తుకెళ్లారు.జులై 29 నుండి,ఆగస్టు 1 మధ్యన ఇట్టి చోరీ జరిగి ఉంటుందని రామకృష్ణయ్య తెలిపాడు.బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇదిలా ఉండగా ధర్మపురిలో వరస దొంగతనాలు జరగడంతో స్థానికులు భయాందోళన గురవుతున్నారు.ఇంటికి తాళం వేసి ఉన్న ఇండ్లను దుండగులు గుర్తిస్తూ,పథకం ప్రకారం చోరీలకు పాల్పడుతున్నారు.స్థానికులు ఎవరైనా తమ ఇండ్లకు తాళం వేసి వేరే ఊరికి వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చర్చించుకుంటున్నారు.పోలీసులు నిఘా వ్యవస్థను పెంచి,చోరీలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## తల్లికి దహన సంస్కారాలు చేసిన కూతురు

**- దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని రజక ప్రాంతానికి చెందిన నిరుపేద పద్మశాలి వృద్ధురాలు ఇప్పకాయల వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, మృతురాలి దహన సంస్కారాలు కూతురు ఇప్పకాయల పద్మ అన్ని తానై తల్లికి దహన సంస్కారాలు నిర్వహించింది. వృద్ధురాలు వెంకట లక్ష్మికి మగ సంతానం ఎవరూ లేరు. ఒకే కూతురు పద్మ ఉండటంతో తల్లి బాగోగులు చూసుకునేందుకు ఎవరూ లేరని నిశ్చయించుకొని పద్మ వివాహం చేసుకోకుండా తల్లి వంఎట ఉండి ఆమె సంరక్షణ బాధ్యతలు చేపట్టింది. సంఘటన పట్టణంలో పలువురిని కంట తడి పెట్టింది. ఈ రోజుల్లో కోట్లు సంపాదించిన తల్లిదండ్రులను వారి ఆస్తిని తీసుకొని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తరుణంలో పద్మ తల్లిదండ్రుల కొరకు వారి వెంట ఉండటం, పట్టణ వాసులు ఆమె చేసిన దాన్ని పొగడుతున్నారు. పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్పీటీసి ఆయిల రమేష్ ఆధ్వర్యంలో దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఐల రమేష్ 3వేలు, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ 3వేలు, పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు మేరుగు యాదగిరి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబమైన పద్మశాలికి చెందిన వారిని ఆదుకుంటామని రమేష్ తెలిపారు. దహన సంస్కారాలకు సంబంధించిన ఏర్పాట్లను చేపట్టారు. పద్మశాలి కుల సంఘం పెద్దలు ఆయిల సాంబమూర్తి, పెగడ పరుశ రాములు, కొండ సత్తయ్య, కాలనీవాసులు పలువురు పర్యవేక్షించారు.


కోటేషన్ నోటీసు ప్రకటన

మండల పరిషత్ కార్యాలయం, మంథని, పెద్దపల్లి జిల్లా

నోటిఫికేషన్ నెం: ఎంపీపీ/కోటేషన్/2023/ఎ, కోటేషన్ నోటీసు ప్రకటన తేది: 03.08.2023 మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చేపట్టే అభివృద్ధి/ మెయిన్టనెన్స్ పనుల్లో భాగంగా అంచనాలు తయారు చేయుటకు అవసరముగు నాన్- ఎస్ఎస్ఆర్ ఐటమ్స్ యొక్క రేట్లు తెలుసుకొటకు కోటేషన్లు పిలువబడుచున్నవి. ఈ క్రింద తెలిపిన వాటికి సంబందించిన ఐటమ్స్ యొక్క రేట్లకు కోటేషన్లు పిలువబడుతున్నవి. 1. మండల ఆఫీసు కొరకు టేబుల్ మరియు దానిపై గ్లాసు (8' X 3') 2. మండల ఆఫీసులో 4ఎంఎం థిక్ పాలి గ్రానైట్ షీట్‌లల్లో వర్క్ 3. మండల ఆఫీసులో పరదాలు 4. మండల ఆఫీసులో ఎస్ టైపు స్పాంజ్ కుర్చీలు (ఎంఎస్‌ఫ్రేమ్) 5. మండల ఆఫీసులో జాతీయ నాయకుల ఫోటోలు (21 X 16) ఏర్పాటు చేయుటకు మండల కార్యాలయంలో పైన తెలిపిన వస్తువుల యొక్క రేట్ల కోసం కోటేషన్లు పిలువబడుచున్నవి.

ఈ వెంట్ : 1. కోటేషన్ దాఖలు ప్రారంభ తేది: 4.08.2023 నుండి 2. కోటేషన్లు దాఖలు చివరి తేది: 11.08.2023 వరకు . నోట్: తదుపరి పూర్తి వివరములకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డులో చూడగలరు.

సం/

మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి

మండల ప్రజా పరిషత్

మంథని, కార్యాలయం

# ప్రారంభమైన శక్తి పంచాయతన యాగం వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



అదిక శ్రావణ మాసం సందర్భంగా లోక కళ్యాణార్థం శ్రీవిద్యాసేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 2 నుండి 5వ తేది వరకు నిర్వహించే శక్తి పంచాయతన యాగం వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రాజేశ్వరశర్మ, పాలెపు శ్యాంసుందరశర్మల ఆధ్వర్యంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయం నుండి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వరకు అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో మొదటగా గోమాత పూజ, పుణ్యాహవచనం, అర్చనలు, పారాయణాలు ,హవనం, అరుణహోమం, లలిత సహస్రనామ పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, కుంకుమార్చనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాలెపు నర్మద రాజేశ్వరశర్మ, శ్యామ్‌సుందరశర్మ, భీర్నంది భానుమూర్తి, సేవాపతి ప్రవీణ్‌కుమారాచార్య, చంద్రశేఖరశర్మ, నితిన్‌కుమార్, సతీష్ పాండే, సాయికిరణ్‌శర్మ, రాజేంద్రప్రసాద్‌శర్మ, వెంకట రమణ, నరసింహమూర్తి, అరుణ్‌శర్మ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు, కాల్వగడ్డ శ్రీరామలింగేశ్వర ఆలయ సభ్యులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## "ఛలో కోరుట్ల" పోస్టర్ ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



పద్మశాలీ రాజకీయ యుద్ధభేరి రాజ్యాధికార సాధన కోసం తెలంగాణ రాష్ట్ర స్థాయి "ఛలో కోరుట్ల" పోస్టర్‌ను స్థానిక పద్మశాలీ సంఘం, యువత ఆధ్వర్యంలో పద్మశాలీ కళ్యాణ భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలు 40లక్షలు ఉన్నారని, ఇప్పటికీ పద్మశాలీలకు చట్టసభల సరైన గుర్తింపు లేదని, ఏ రాజకీయ పార్టీ ఇంత జనాభ ఉన్న పద్మశాలీలకు చట్ట సభల్లో సరైన గుర్తింపు లేదన్నారు. రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్‌లో కాకుండా ఈ సారి పద్మశాలీలు అధికంగా ఉన్న కోరుట్ల ప్రాంతంలో ఈ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం మధు, జక్కుల ప్రసాద్, నాగభూషణం, మధు, ధనుంజయ్, ప్రసాద్, విశ్వనాథం, భూమానందం, నవీన్, రాజగంగారాం, రమేష్, అశోక్, గంగాధర్, లక్ష్మీపతి, సుధాకర్, ప్రసాద్, జ్ఞానేశ్వర్, మనోజ్, శ్రీనివాస్, శివప్రసాద్, రాజేంద్రప్రసాద్, శేఖర్, వెంకన్న, మురళి, నారాయణ, శంకర్, రాజేశం, రమేష్ , ప్రసాద్, రాజన్న, శ్యామ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం

కోరుట్ల, ప్రభాతవార్త



తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని, పుట్టిన అరగంట లోపే నవజాత శిశువులకు తల్లి పాలను అందించాలని సూపర్ వైజర్ కాసుల హేమలత అన్నారు. పట్టణంలోని మాదాపూర్ కాలనీ లోని, ఐబిరోడ్-2, భీముని దుబ్బ-1, 2, 3ల్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆగష్టు నెల మొదటివారం నుండి తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, మొదటి ఆరునెలల వరకే తల్లిపాలు ఇవ్వాలన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు చేసి, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అనీల్‌కుమార్, ఎఎన్ఎం సౌజన్య, అంగన్‌వాడీ టీచర్లు బాస అనసూర్య, చింత అరుణ, పుష్పలత, లక్ష్మీ, భాగ్యలక్ష్మీ, తిరుమల హిమగిరి, రాజమణి, పోతుగంటి పద్మ, ఆర్పీ వసంత, ఆయాలు సునీత, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఇంద్రకిరణ్‌రెడ్డికి సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలో నూతనంగా రెండవ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఇంద్ర కిరణ్‌రెడ్డిని మాస్టర్ మైండ్స్ కంప్యూటర్స్ అధినేత శివ ప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణ, మండల ప్రజలకు మెరుగైన సేవలతో పాటూ, యువతకు తోడ్పాడు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ రక్షిత పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ ఇచ్చిన డిపిఎం తిరుపతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో మల్లికార్జున మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘాల అసిస్టెంట్లకు ఆర్థిక అక్షరాస్యత మీద ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణలో భాగంగా సంఘాల సభ్యులు వారి కుటుంబం ఆర్థికంగా ఎలా అభివృద్ధి చెందాలనే విషయాలపై వారికి పూర్తిగా డిపిఎం తిరుపతి, సిఆర్‌పి లు రజిత, రమ, లావణ్య, రజిత శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం లతా మంగేశ్వరి, సిసిలు మారేళ్ళ శ్రీనివాస్, పాలితం మల్లయ్య, ఒజ్జె కొమురయ్య, దొడ్డే విజయ, వంగల రాజకుమారి, భవాని, పవన్ కుమార్ తో పాటు అన్ని గ్రామ సంఘాల అసిస్టెంట్స్‌లు హజరయ్యారు.

## లబ్ధిదారులకు గొర్రెలు అందజేసిన సర్పంచ్

ఓదెల, ప్రభాత వార్త:



మండలంలోని హరిపురం గ్రామంలో 12 గొర్ల యూనిట్ల లబ్ధిదారులకు గొర్రెలను గ్రామ సర్పంచ్ గుండేటి మధు యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సిఎం కేసీఆర్ గొల్ల కురుమలకు ఇస్తున్నటువంటి గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా హరిపురం గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం 12 గొర్రెల యూనిట్ల లబ్ధిదారులకు గొర్రెలను అందజేశామని అన్నారు. కాగా సిఎం కేసీఆర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ అమ్ముల బిక్షపతి యాదవ్, గొర్రెల పెంపక దారుల సంఘం అధ్యక్షులు గుండేటి కిష్టస్వామి, వెటర్నరి డాక్టర్ మౌనిక, జి. వెంకయ్య, శ్రీనివాస్, రాజమల్లు, అరవింద్, అయిలయ్య, మద్దెల మహేందర్, గుండేటి రమేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతూ రాయాలి.... నేర్పుతూ ఎదగాలి

వీణవంక, ప్రభాత వార్త:



ప్రాథమిక స్థాయిలో చదువుతూ రాయాలి.... నేర్పుతూ ఎదగాలని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, నోడల్ అధికారి శోభారాణి అన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో మౌళిక భాషా గణిత సామర్ధ్యాల సాధన కోసం 2022 ఆగస్ట్ 15 నుండి అమలు చేస్తున్న తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బుధవారం వీణవంక ప్రభుత్వ హైస్కూల్ లో ఎఫ్ఎల్ఎన్ పై రెండు రోజులుగా జరిగే శిక్షణ కార్యక్రమాన్ని నోడల్ అధికారి శోభారాణి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... విద్యార్థులు తాము గ్రహించి, చూసిన, చదివిన కథ లేదా కవితను తమ మాతృభాష లో గాని, బడి భాషాలో గాని మాట్లాడడం, ప్రశ్నించడం, కారణాలు చెప్పడం, తన స్వీయ అనుభవాలను తనదైన శైలిలో లిఖిత పూర్వకంగా వ్యక్తపరిచేలా భావ ప్రసార అనుభవాలను తనదైన శైలిలో లిఖిత పూర్వకంగా వ్యక్త పరిచేలా భావ ప్రసారనైపుణ్యాలను రూపొందించడం శిక్షణ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి, రిసోర్స్ పర్సన్‌లు బాలాజీ, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, కరుణాకర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఉచిత హెల్త్ క్యాంపు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని తిరుమల నర్సింగ హోం ఆధ్వర్యంలో డాక్టర్లు బి.నాగరాజు, మహేష్‌ల ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతమైన 17వ వార్డులో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వరద నీటితో కాలనీలు జలమయమయ్యాయని, అట్టి మురికి నీటిలో దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి అంటు వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, నాయకులు ఫహీం, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు హాట్ బాక్స్‌ల అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



కథలాపూర్ మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలోని కళ్యాణ మండపంలో "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలకు హాట్ బ్యాక్స్‌లను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు వారి ఆహారాన్ని నిల్వ ఉంచుకునేందుకు, తాజాగా ఉండేందుకై హాట్‌బాక్స్‌లు అందించామన్నారు. అనంతరం మండలంలోని బొమ్మెన గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన పంట పొలాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కోలకాని శేఖర్, నరేందర్‌రెడ్డి, ఎంజి.రెడ్డి, ఎంపీటీసీలు జిల్లా రాజు, గంగారెడ్డి, రమేష్‌రెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్ చుక్క దేవరాజం, నాయకులు ఆదిరెడ్డి, శ్రీనివాస్, రమేష్‌గౌడ్, చౌదరి, ఇర్ఫాన్, నరేందర్, రమేష్, లక్ష్మీనర్సయ్య, రమేష్, మహిపాల్, అశోక్, రాజరెడ్డి, మోహన్, సత్తార్, మహేష్, జలేందర్, శ్రీనివాస్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, రాజు, అరుణ్, శ్రీధర్, శ్యామ్, రాధలు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఝాన్సీ రోడ్‌లో రూ. కోటి 50లక్షలతో జాతీయ రహదారి చాకలి ఐలమ్మ విగ్రహం నుండి ఝాన్సీ రోడ్ చివరి వరకు నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు, అదనపు కలెక్టర్ లతలు భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్‌లైన్ల ద్వారా గతంలో ఉన్న రోడ్డు ధ్వంసం అయ్యిందని, అట్టి రోడ్డును తొలగించి, నూతనంగా సీసీ రోడ్డు ఏర్పాటుకు భూమిపూజ చేశామన్నారు. పట్టణంలో ధ్వంసమైన రోడ్లన్నింటిని పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారు. ఆర్డీఓ రాజేశ్వర్, డిప్యూటీ డీఈఈ అభినయ్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లతో పాటూ పలు వార్డుల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# పారదర్శకంగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నిరుపేదల కోసమే నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ నూకపల్లి డబుల్ బెడ్‌రూం కాలనీలో 520 డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం రూ.49.14 లక్షలతో ఎలక్ట్రికల్ వర్క్స్ పనులకు బుధవారం భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ పారదర్శకంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ చేయడం జరుగుతుతుందని,డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని డబుల్ బెడ్‌రూం నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందని,మౌలిక వసతుల కల్పన జరుగుతుందని,నేడు ఎలక్ట్రిక్ పనులు జరుగుతున్నాయని అన్నారు.మంత్రి ప్రశాంత్‌రెడ్డిని కోరగానే రూ.5 కోట్ల నిధులు,మంత్రి దయాకర్‌రావు రూ.2 కోట్ల నిధులు,మంజూరు చేయడం వల్ల కొంత పనులు పురోగతి పొందుతున్నాయని అన్నారు. అధికారులు నిరంతర శ్రమతో పనులు వేగంగా జరుగుతున్నాయని,గృహలక్ష్మిపథకంలో భాగంగా 3000 ఇండ్ల కోసం మంజూరు అయ్యాయని, నిజమైన ఇల్లు లేని స్థలం ఉన్న నిరుపేదలకు అందజేస్తామని అన్నారు.గతంలో ఇండ్ల పంపిణీలో బ్రిడ్జి లోన్ అని చెప్పి రూ.45 వేలు లోన్ తీసుకున్నారని,ఇల్లు పునాదిలోనే ఆగిపోయిందన్నారు.బీజెపి నాయకులు అసత్య ప్రచారాలు మాని,నిరుపేదల కోసం కట్టే డబుల్ ఇండ్లలో జీఎస్టీ కట్ చేసి విధంగా కృషి చేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే 4 వేల కోట్లు బ్రిడ్జి లోన్ మాఫీ చేయడం జరిగింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామాల్లో 75 వేలు స్కీమ్ ఉంటే రూ.5 లక్షల ఇంటికి జీఎస్టీ రూపంలో 90 వేలు కేంద్రంలో కట్ చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు కేటాయించిన భూమిలో అసలు కనీస వసతులు లేకనే ఇళ్ల నిర్మాణం చేపట్టలేదని,గత నాయకులు రశీదులు చూపి మోసం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డిఈలు రాజేశ్వర్, మిలింద్, ఆనంద్‌రావు, సమిండ్ల శ్రీనివాస్, పంబల్‌రామ్ కుమార్,బొడ్ల జగదీష్,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కనీస అభ్యసన స్థాయి సాధించాలి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ తెలుగు శిక్షణ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు మెనేని స్వర్ణలత-రాజనర్సింగరావు బుధవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థుల కనీస అభ్యసన స్థాయిలను మెరుగుపరచడానికి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని అమలు పరుస్తుందని ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఓ సంతోష్,ఎఫ్ఎల్ఎన్ కోర్స్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్‌రావు,అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ నాంపల్లి మల్లేషం,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు హరిత,ఆర్పీలు హరికృష్ణ,ప్రసాద్,సంతోష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంతో పాటు గ్రామాల్లో మృతిచెందిన కుటుంబ సభ్యులను పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పరామర్శించారు.జగిత్యాల పట్టణం 12వ వార్డు గాంధీనగర్‌లో బొమ్మెన ధర్మానందం తల్లి చంద్ర అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా ఆమె పార్థీవదేహానికి జీవన్‌రెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అలాగే హస్నాబాద్‌లో గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన మాజీ ఉప సర్పంచ్ భాస్కర్ రావు,అనారోగ్యంతో మృతి చెందిన మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్సీ వెంట కౌన్సిలర్ నక్క జీవన్,జగిత్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను రాజేందర్, కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షులు బొల్లి శేఖర్,నాయకులు అల్లాల రమేష్‌రావు,బత్తుల గంగాధర్,దూడ గంగాధర్,మల్లారెడ్డి తదితరులున్నారు.

## లక్ష్మీపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం లోని లక్ష్మీపూర్ గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు,పిల్లలకు అన్నప్రాసన్న కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.తల్లిపాల వల్ల శిశువుకు సరైన పోషకాహారం అందుతుందని,రోగనిరోధక వ్యవస్థ మెరుగవుతుందని తెలిపే పోస్టర్స్,వీడియోలను ప్రదర్శింపచేసి గర్భిణీలకు బాలింతలకు తల్లిపాల వల్ల తల్లికి,పిల్లలకు కలుగు ప్రయోజనాల గురించి సూపర్వైజర్ జి.జానకి వివరించారు.తల్లిపాలు బిడ్డకు దేవుడిచ్చిన వరం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకు జాన్,ఎయస్ఎం ఫాతిమా,అంగన్వాడీ టీచర్లు,జయప్రద,సునీత, పద్మజ,జలజ,రాజమణి, సరిత,స్వయం సహాయక గ్రూప్ సభ్యులు,తల్లులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కుర్ర సత్యనారాయణకి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కేటాయించిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు పుష్పగుచ్చం అందజేసి ధన్యవాదాలు తెలిపి,సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జగిత్యాల జిల్లా ఎరుకల సంఘం కార్యవర్గ సభ్యులు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ భిక్షపతి,కార్యవర్గ సభ్యులు సారయ్య,కడెల్ గంగాధర్,వనం గంగయ్య,గంగాధర్,వనం మధు,పోచయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జీహాదీల దిష్టిబొమ్మ దహనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హర్యానాలో జరిగిన సంఘటనపై నిరసనగా స్థానిక తహశీల్ చౌరస్తాలో జీహాదీల దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పద్మకర్ మాట్లాడుతూ శ్రావణమాసం తొలి సోమవారం దేవాలయంలో పవిత్ర పూజలు నిర్వహించే సాంప్రదాయం పాండవుల కాలం నుండి వస్తుంది.అందులో భాగంగానే నిన్న మేవత్ ప్రాంతంలో పూజల కోసం వెళ్లిన హిందూ భక్తులపై జిహాదీ మూకలు ఘోరంగా దాడులకు పాల్పడం జరిగాయని,ఈ దాడుల్లో భజరంగ్‌దళ్ కార్యకర్తలు,పౌరులు,హోంగార్డు ప్రాణాలు కోల్పోయారని,హిందువులపై జరిగే ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరం.ఇట్టి సంఘటనలను జరుగకుండా కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్,ప్రచార ప్రముఖ్ బెజ్జంకి సుభాష్,కోశాధికారి రాములు, పట్టణ అధ్యక్షులు జిట్ట వేణీఅరుణ్,నగర కార్యదర్శి గణపతి నరేందర్,భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసిఎస్ రాజు,కాశీనాథం కార్యకర్తలు హిందూ బంధువులు వివిధ ధార్మిక క్షేత్రాలు పాల్గొన్నారు.



## బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలోని గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను బ్రిడ్జిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించి ప్రజలు పడుతున్న బాధలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాగి శేఖర్ మాట్లాడుతూ కొడిమ్యాల మండల కేంద్రం నుండి నాచుపల్లికి వెళ్లే బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడంతో తాత్కాలిక రోడ్డు నిర్మించిన వర్షం తాకిడికి కొట్టుకపోవడం జరిగిందని,ఈ రోడ్డు వెంబడి నిత్యం కొండగట్టు,జగిత్యాల,జెఎన్టీయుకు వెళ్లే విద్యార్థులు,ఉపాధ్యాయులు,కొండగట్టుకు వెళ్లే భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో వెళ్లడం జరుగుతుందని అన్నారు.అయినా ప్రభుత్వం పట్టించు కోకుండా మొద్దు నిద్రలో ఉందని అన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని తాత్కాలిక రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు వినోద్‌నాయక్,కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు రాచకొండ చందు,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి కసారపు శ్రీకాంత్,నేరెళ్ల చింటూ,ఆసిఫ్,అనిల్,సురేష్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## గుణాత్మక విద్య పెంపొందించేందుకు తొలిమెట్టు

వెల్గటూర్,ప్రభాతవార్త :

ప్రాథమిక స్థాయిలో సరైన మౌలిక భాషా గణిత సామార్థ్యాలు తద్వారా గుణాత్మక విద్యను అందించేందుకు తొలిమెట్టు దోహదపడుతుందని శిక్షణ కోర్సు డైరెక్టర్,మండల విద్యాధికారి బత్తుల భూమయ్య పేర్కొన్నారు.తొలిమెట్టుపై చెగ్యాం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు తొలివిడత శిక్షణ శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది వారిలో తరగతికి తగిన సామార్థ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తొలిమెట్టు మండల నోడల్ అధికారి ఎం.లచ్చయ్య,సహాయ కోర్స్ డైరెక్టర్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్,రిసోర్స్ పర్సన్లు సుదమల్ల రవీందర్,గోనె సత్తయ్య,ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తెలుగు బోధించే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల మండల వెల్దుర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అయిల్నేని శాంతపురావు మామయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.వెంట సర్పంచ్ బుర్ర ప్రవీణ్‌గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,నాయకులు శేఖర్, శ్రీనివాసరావు,రవీంద్రరావు,వెంకటేశ్వరరావు,రామస్వామి,తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను గుర్తించాలి

**ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**

సారంగాపూర్,ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీ సేవలను ప్రభుత్వం గుర్తించాలని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కారోబార్ల సంఘం ఆధ్వర్యంలో ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామ పంచాయతీ సేవలు మరువలేనివి అన్నారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.దశాబ్దాలుగా గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కారోబార్లను,బిల్ కలెక్టర్లుగా,సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు.గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించేలా శాసనమండలి సభలో చర్చలేవనెత్తి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.



మెటుపల్లి వార్త

# తెగిన చెరువులను, కుంటలను, రోడ్డులను పరిశీలించిన ఎమ్మెల్యే

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంతోపాటు గుండంపల్లి, సాతారం, రేగుంట, గొర్రెపల్లి గ్రామాలలో తెగిన చెరువులను, కుంటలను, రోడ్డులను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను బుధవారం ఆదేశించారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద చెరువు తెగి భారీగా వరదతో దిగువనున్న ఆయకట్టు రైతులకు, పెద్ద చెరువులో ఉన్న చేపల వల్ల గంగపుత్రులకు భారీ నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం విధివిధానాలను ప్రకటించిన తర్వాత రైతులకు నష్టపరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. ముందుగా తెగిన పెద్ద చెరువు నీటి ప్రవాహాన్ని ఆపడానికి చర్యలు తీసుకుంటామని తర్వాత ఆయకట్టు నిర్మించడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి సరోజన, ఎంపిడిఒ జగదీష్, ఏవో లావణ్య, టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్, దేవ మల్లయ్య, సిరిపురం రవీందర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బొద్దుల లక్ష్మణ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన రాముడుగు బుచ్చయ్య కుటుంబానికి సహాయం అందించాలని స్థానిక నాయకులు కేసీఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ను కోరగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం వాటితో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సహాయం అందించిన బిసి ఉద్యమ యువ నాయకుడు బొద్దుల లక్ష్మణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, రజక సంఘం అధ్యక్షులు మేడిచెల్మల చంద్రయ్య, రాముడుగు మొండయ్య, శ్రీనివాస్, రాములు, ఓదెలు, జయన్న తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ పాలనలోనే రోడ్ల విస్తరణ, అభివృద్ధి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



సిఎం కెసిఆర్ పాలనలోనే రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులు జరిగాయని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం మెట్‌పల్లిలోని వెల్లుల్ల రోడ్‌లో టియుఎఫ్ఐడిసి నిధులు నుండి 1.5కోట్ల రూ.లతో వెల్లుల్ల రోడ్డు నుండి పోలీస్ స్టేషన్ వరకు చేపట్టనున్న సిసి రోడ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ నుండి వెల్లుల్ల రోడ్‌కు, సిసి రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి అవుతాయని అలాగే నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు తెలంగాణ వచ్చాక వచ్చాయని సిఎం కెసిఆర్ ఐటి శాఖ మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవితల సహకారంతో ఇంకా మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, కౌన్సిలర్ జంగోని మానస, యామ రాజయ్య, మర్రి పోచయ్య, లంక గంగాధర్, కిషోర్, బుచ్చిరెడ్డి, మెరుపు గంగాధర్, మార్క గంగాధర్, సింగిల్ విండో చైర్మెన్ లింగారెడ్డి, గంగారెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, పూదరి సుధకర్‌గౌడ్, విజయ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్‌యాదవ్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



టిపిసిసి అధికార ప్రతినిధిగా నియమకమైన బాల్కొండ నియోజకవర్గానికి చెందిన బాస వేణు గోపాల్ యాదవ్‌ను మెట్‌పల్లిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈమేరకు వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య, రైతులు మాసం సత్యనారాయణ, చెను న్నరు శివకుమార్, కమ్మము నాగరాజు, హరీష్, సుందర్‌యాదవ్, తక్కురి దేవేందర్, బద్దం రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య 147వ జయంతి వేడుకలు

కథలాపూర్, ప్రభాతవార్త

మన దేశ జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య 147వ జయంతి వేడుకలను నవతరం యూత్ ఆధ్వర్యంలో మండలంలోని సిరికొండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు గాంధారి శ్రీనివాస్, కాసోజి ప్రతాప్, చింతకుంట శివరాజ్, కాసోజి ప్రశాంత్, అశోక్‌గౌడ్, ముఖేష్‌గౌడ్, రాహుల్, వెంకటేష్, భాను, మల్లికాంత్‌తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కుటుంబాల భరోసాకు ఇన్సూరెన్స్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



జర్నలిస్టుల కుటుంబాల భరోసా కోసం ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుందని టీయుడబ్ల్యుజెహెచ్ మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్, ప్రింట్ మీడియా అధ్యక్షుడు సురేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాల యంలో నిర్వహించిన సమావేశంలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో చేయించిన 40 పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీ బాండ్ పేపర్లను సభ్యులకు పంపిణీ చేశారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో రాత్రి పగలు అనే తేడా లేకుండా ఆయా ప్రాంతాలకు వెళుతుంటారాని అనుకొని ప్రమాదాలు సంభవించినప్పుడు ఇన్సూరెన్స్ పాలసీ బాసటగా నిలుస్తుందని పాలసీ చేయించినట్లు తెలిపారు. జర్నలిస్టులకు మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్, ప్రింట్ మీడియా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, గౌరవాధ్యక్షుడు దాసం కిషన్, ఉపాధ్యక్షులు మసుల ప్రవీణ్, అజీమ్, సంయుక్త కార్యదర్శులు జంగం విజయ్, తరి రాజశేఖర్, సభ్యులు అలాల రాజేష్, శ్రీనివాస్, రఫీ, గంట రామ్మోహన్‌రావు, సాజిద్, సోహెల్, ఆఫ్రోజ్, మహేందర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌చిత్రపటానికి పాలాభిషేకం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో బిడి కంపెనీ టేకదారులకు రూ.2వేల ఆసరా పెన్షన్ అందించనున్నట్లు సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శివాజీ బీడీ కంపెనీ మండల టేకదారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిడి కార్మిక సంఘ నాయకులు ఎండి మౌలానా ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ మేరకు ఎండి మౌలానా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బిడి పరిశ్రమ సరిగా నడవకపోవడంతో టేకదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా తరుణంలో ఆసరా పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి గతంలో విన్నవించగా స్పందించిన కెసిఆర్ ఆసరా పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీ కంపెనీ టేకదారులు దాసరి రాములు, కంఠం గోవర్ధన్, చాట్ల శ్రీనివాస్, గాజంగి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఎమ్మెల్యేకు అంగన్‌వాడీల వినతి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ ఏఐటియుసి ప్రాజెక్ట్ సమితి సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అంగన్‌వాడీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రాజెక్టు జనరల్ సెక్రటరి భాగ్య మదాస్తు, లావణ్య, మదాస్తు పద్మ, ఏఐటియుసి జిల్లా నాయకులు ఉస్మాన్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## తొలిమెట్టు శిక్షణా కేంద్రాన్ని సందర్శించినా జిల్లా వైద్యాధికారి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ప్రాథమిక స్థాయి పాఠశాలల విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యం పెంపొందించే ఉద్దేశ్యంతో అమలవుతున్న తొలిమెట్టు కార్యక్రమంపై నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు జిల్లా వైద్యాధికారి డా.బి.జగన్మోహన్‌రెడ్డి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం బోధించినప్పుడే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యంలు సాధించబడుతాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యప్రణాళికలను ఉపాధ్యాయులు అవగాహన చేసుకుని, విద్యార్థులచే కృత్య పత్రాలతో సాధన చేయించాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తొలిమెట్టు నోడల్ అధికారి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గణేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో బిడి కంపెనీ టేకదారులకు రూ.2016వేల ఆసరా పెన్షన్ అందించనున్నట్లు సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ మెట్ పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీకి బుధవారం బిడీ కంపెనీ టేకదారులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టేకదారులు వడ్లకొండ అనసూర్య, ద్యావనపెల్లి దేవయ్య, అల్లె లక్ష్మీరాజం, గుండేటి నాగేశ్వర్, భూమేశ్వర్, సుదర్శన్, నాయకులు పుల్ల జగన్‌గౌడ్, డాకూరి వెంకటేష్, రాజేం ద్రప్రసాద్, కొమ్ము రవీందర్, గంగారెడ్డి, డా.బాలరాజు, దశగౌడ్, వేణు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కె. రమేష్ కు ఘనంగా సన్మానం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ఓదెల మండలం తహశీల్దార్ కె. రమేష్ బదిలీపై మంచిర్యాల జిల్లాకు వెళ్తున్న సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... తహశీల్దార్ కె. రమేష్ ప్రతి ఒక్కరితో మమేకంగా ఉంటూ ఆఫీస్ సిబ్బంది, ప్రజలను ఎంతో ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను పరిష్కరించారని, వారి సేవలు ప్రజలకు ఎంతో చేశారని, వారి సేవలు మరువలేని, ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు వారికి ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. తహశీల్దార్ రమేష్ మాట్లాడుతూ మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాత్రికేయ మిత్రులు, ప్రజలు నాకు సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, ఎంపిడివో జి. సత్తయ్య, డిప్యూటి తహశీల్దార్ అనిల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్, నర్సింగరావు, జూనియర్ అసిస్టెంట్ అనిల్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మద్దెల కమల నర్సయ్య, విఆర్ఏలు, రేషన్ డీలర్లు, పాత్రికేయ మిత్రులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పోలీసు బండి ఇలా... ప్రజలకు రక్షణ ఎలా ?

ముస్తాబాద్, ప్రభాతవార్త.




స్థానిక పోలీస్ స్టేషన్‌కు సంబంధించి బొల్లేరో వాహనం కస్తూర్బా గురుకుల పాఠశాల ముందు మోరాయించడంతో సుమారు గంట సేపు వాహనం ఇక్కడే నిలిచిపోయింది. ప్రజలకు అత్యవసర పరిస్థితి వస్తే 100కు కాల్ చేస్తే 100 స్పీడ్‌తో రావాల్సిన వాహనం రోడ్డుపై నిలిచిపోవడంతో అటువైపుగా వెళ్లే వాహన దారులు, స్థానికులు పోలీసు బండి ఇలా ఉంటే ఆపద సమయంలో ప్రజలకు రక్షణ ఎలా ? అని ముచ్చటించుకుంటున్నారు. ఆ సమయంలో స్టేషన్‌కు సంబంధించిన మరో పెట్రోలింగ్ వాహనం కూడా అందుబాటులో లేక అక్కడి నుంచి పోలీసులు ప్రైవేట్ వాహనంలో విధులకు వెళ్లినట్లు సమాచారం. అనంతరం స్థానిక మెకానిక్ సహాయంతో వెహికిల్ స్టార్ట్ చేసుకొని బొల్లేరో వాహనాన్ని కానిస్టేబుల్ స్టేషన్‌కు తరలించడం గమనార్హం.

## సహకార సంఘాలతో కార్పోరేటీకరణకు కట్టడి

వీర్నపల్లి, ప్రభాతవార్త:



సహకార సంఘాలతోనే కార్పొరేటీకరణను కట్టడి చేయొచ్చని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో బుధవారం కేడీసీసీబీ బ్యాంకును నాఫ్కాబ్ చైర్మన్ రవీందర్ రావుతో కలిసి ప్రారంభించారు. సహకార సంఘాల బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలు చేస్తున్నారన్నారు. సహకార బ్యాంకుల సేవలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. వరంగల్ పర్యటనలో కిషన్‌రెడ్డి వాఖ్యలు సరికాదన్నారు. రాష్ట్రానికి వచ్చే నిధుల కంటే చెల్లించే పనులు అధికమన్నారు. భారాసాలో భాజాపాను మించిన దేశభక్తులు ఉన్నారన్నారు. కాంగ్రెస్, తెదేపా ప్రభుత్వాలు అలజడులు, అణిచివేత విధానాన్ని అనుసరించాయన్నారు. ప్రత్యర్థ పార్టీలైన భాజపా, కాంగ్రెస్‌లు పాలిత రాష్ట్రాలతో తెలంగాణను పోల్చి చూసుకోవాలని సూచించారు. తెలంగాణలో ప్రతి ఒక్కరు గర్వంగా బ్రతికే రోజులు తెస్తామన్నారు. ప్రజాప్రతినిధులు గెలిచినా ఓడినా ప్రజల్లో ఉండాలన్నారు. మంత్రి కేటీఆర్ సూచనతో వీర్నపల్లిని సాగిలో దత్తత తీసుకుని అభివృద్ధి చేశామన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినోద్‌కుమార్‌కు గ్రామపంచాయతీ కార్మికులు, కార్యదర్శులు, తహసీల్దార్ తఫజుల్‌హుస్సేన్ వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, జడ్పీటీసీ కళావతి, ఎంపీపీ భూల, సర్పంచి దినకర్, ఎంపీటీసీ అరుణ్, పీఏసీఎస్ చైర్మన్‌లు మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సుధీర్‌రావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణ, సెస్ చైర్మన్ రామారావు, డైరెక్టర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## 11 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సన్నాహక సభ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ఈ నెల 11 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సన్నా హక సభకు మండలంలోని మాదిగ,మాదిగ ఉప కులాల బంధువులందరూ హాజరు కావా లని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పకులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని,ఆగస్టు రెండో వారంలో జరగబోవు మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బచ్చలి రజనీకాంత్‌మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మండల ఇంచార్జ్ రాసాపెల్లి రవికుమార్ మాదిగలు పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ రాసాపెల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి గ్రామ కమిటీల నిర్మాణాలలో భాగంగా వారు మాట్లాడుతూ మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలను చైతన్యం చేస్తూ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను వేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం జరిగిన గ్రామ కమిటీలలో కిష్టంపేట్,ఎదులపూర్,మీర్జంపేట, మల్లయ్యపల్లి, పందిల్ల,మడిపల్లిలలో పూర్తిగాకా ఇంకా మిగిలిన గ్రామాలు కూడా పూర్తి స్థాయిలో నిర్మాణం చేసి యావత్తు మాదిగ జాతిని చలో హైదరాబాద్ సభను తరలించి విజయవంతం అయ్యేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత తీసుకురావాలని,కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చే దిశగా మలిదశ ఉద్యమంలో అందరు భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ పుల్లూరి సాగర్,ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నగర సహాయ కార్యదర్శి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని నూతన ఎసిపి తులా శ్రీనివాస రావును సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి, అభినందనలు తెలిపారు. గోదావరి బ్రిడ్జ్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఎసిపిని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో గోదావరిఖని సమీపంలోని గోదావరిలో నీరు నిండుకుండలా ఉండటం వల్ల చాలా మంది ప్రజలు వ్యక్తిగత, కుటుంబ సమస్యలతో ఇక్కడ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. గోదావరి నది వద్ద పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న బాధితులను కాపాడే తరుణంలో పోలీసులు ప్రాణాలకు సైతం తెగించాల్సి వస్తుందని అన్నారు. ఆత్మహత్యలకు కేంద్రంగా మారిన గోదావరి బ్రిడ్జికి ఇరువైపులా ఫెన్సింగ్ వేయించాలని ఈ సందర్భంగా ఆయనను కోరారు. ఆయన వెంట సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తోడుపునూరి రమేష్ తదితరులున్నారు.

## గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెను పరిష్కరించాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తమ సమస్యల పరిష్కారం కోసం 28 రోజులుగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ప్రజాసంఘాల నాయకుడు కంపెల్లి ప్రభాకర్ అన్నారు. బుధవారం 26 కుల సంఘాలతో ఎలిగేడు మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులు 28 రోజులుగా సమ్మె చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంతో చొరవ చూపడం లేదని విమర్శించారు. ఇతర శాఖల సిబ్బంది సమ్మె చేస్తే వెంటనే పరిష్కరించే ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను విడగొట్టి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తుందన్నారు. వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి వారి వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్,కురుమ సంఘం అధ్యక్షుడు అమరగుండ గంగయ్య,బిజెపి యువ నాయకుడు మేదరవేణి రాకేష్,గంగిరెద్దుల సంఘం నాయకుడు సమ్మయ్య,పద్మశాలి సంఘం నాయకుడు శ్రీనివాస్,గౌడ సంఘం నాయకుడు రవి రజక సంఘం నాయకుడు కొమురయ్య లతతో పాటు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## తల్లి పాల వారోత్సవాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు,జూలపల్లి మండలాలలోని ధూళికట్ట,వడ్కాపూర్ గ్రామాల్లో బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. శిశువులకు పాలిచ్చే తల్లులకు గర్భిణులకు కిశోర బాలికలకు పోషకరణ అందించారు. ప్రభుత్వం గర్భిణులకు అందించే పోషకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముర్రుపాలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గొల్లె కావేరి భూమేష్,నర్సింగ యాదవ్,మహంకాళి తిరుపతి,వైద్యాధికారులు సంపత్‌రెడ్డి,డాక్టర్ శ్రావణి,ఐసిడిసి సూపర్వైజర్ సరస్వతి,అంగన్వాడి కార్యకర్త ప్రభావతి,ఆశ శారద,రజిత,వెంకటమ్మ,భారతీయులతో పాటు గర్భిణి తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.




## హోంగార్డ్సలను రెగ్యులరైజ్ చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



హోంగార్డ్సలను రేగులరైజ్ చేయాలని బుధవారం ప్రణాళిక అధ్యక్షుడు వినోద్ కుమార్‌కు జిల్లా హోంగార్డ్సలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాల సంవత్సరాలు నుండి పోలీస్ డిపార్టుమెంటుకు అనుసందనముగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత లేదని అన్నారు. మాకు ఎలాంటి సెలువులు కూడా లేనందున ఆరోగ్య పరముగా ఇబ్బందులపను ఎదురుకొంటున్నామని అన్నారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లా యందు 201 మంది హోంగార్డ్స్ ఉద్యోగంపై ఆధారపడి జీవిస్తున్నామని తెలిపారు. హోంగార్డ్స్ ఉద్యోగమును రేగులరైజ్ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను సమస్యను పరిష్కరించేలా కోరారు. ఈ కార్యక్రమంలో సూర దేవరాజ్,వివనయ్,హోంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కండ్లకలక ఇన్ఫెక్షన్ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దాని వల్ల ప్రమాదం లేదని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని చెప్పారు. కండ్లు ఎర్ర బడటం,నీరు కారడం వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. చికిత్సలో వినియోగించే కంటి చుక్కలు అయింట్మెంట్లు అవసరమైన మందులను సిరిసిల్ల జిల్లా ఆసుపత్రితో పాటు వేములవాడ ఏరియా ఆసుపత్రి జిల్లాలోని సిహెచ్,పిహెచ్‌సి దవాఖానల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పలు జిల్లాలో కండ్లకలక కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో జిల్లా వైద్యధికారి సుమన్ మోహన్ రావు ఫోన్‌లో వివరాలు తెలుసుకున్నారు. కండ్లకలక విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇన్ఫెక్షన్ వ్యాప్తి నివారణ చర్యలు చికిత్స తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కండ్లు బెడిషీట్స్,కర్చీప్, దిండ్లు ఇతరులకు వినియోగించకపోవడం వల్ల వ్యాప్తిని నివారించవచ్చని చెప్పారు.

## పిఎంఎఫ్ఎంఈ స్కీంపై అవగాహన సదస్సు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా పరిశ్రమల శాఖ అధ్వర్యంలో బుధవారం సమీకృత కార్యాలయంలో పిఎంఎఫ్ఎంఈ స్కీంపై అవగాహన ఓరియంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌డివో గౌతంరెడ్డి మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తు విధానాన్ని వివరించారు. సిసిలు, ఎపిఎంలు, ఎంపిడివోలకు కంప్యూటర్‌లు,ఎంఈపిఎంఏ కంప్యూటర్ ఆపరేటర్‌లకు ఆన్‌లైన్ దరఖాస్తు విధానంపై ఓరియంట్ కార్యక్రమం నిర్వహించారు. 80 మంది పాల్గొన్నారు. జిఎం ఉపేందర్,ఎల్‌డిఎం మల్లికార్జున్,అదనపు డిఆర్‌డివోన రవికుమార్, డిపిఎం పద్మయ్య,రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి డిఆర్‌పిలు హజరయ్యారు.

## నిజమైన కార్మిక పక్షపాతి సిఎం కేసిఆర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బీడి పరిశ్రమల టేకేదారుల జీవన భృతి ఇస్తామని మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయించి ఆమోదం చడం పట్ల జిల్లా టేకేదారుల సంఘం నాయకులు సిఎం కేసిఆర్, కేటిఆర్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం బుధవారం అంబెద్కర్ చౌరస్తాలో నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ కార్మికుల పక్షపాతి అని అన్నారు. అన్ని వర్గాల కార్మికులకు ఎన్నో సంక్షేమలు దేశంలో ఎక్కడ లేని విధంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టేకేదారులు పాల్గొన్నారు.

# వరదనీటిలో కొట్టుకుపోయిన 19 చెక్‌డ్యాంలు.. 80కోట్ల ప్రభుత్వ ధనం నష్టం

మొదటి పేజ తురువాయి..



ఒక్కొక్క చెక్‌డ్యాం, కోటి 50లక్షలు మొదలుకుని, 3కోట్ల పైచిలుకు వరకు 19 చెక్‌డ్యాంలకు 80కోట్ల రూపాయలు ప్రజాధనం వెచ్చించారు. ఆరు సంవత్సరాల వ్యవధిలో 19 చెక్‌డ్యాంలు వరద నీటి పాలు కావడంతో నాలుగు నియోజకవర్గాల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లడం, అతి ప్రాచీన కల్వల ప్రాజెక్టు తెగిపోవడం, ఆ మరునాడే కరీంనగర్ ఎల్‌ఎండి ఆరు గేట్లు తెరవడంతో, ఒక్కసారిగా బిజిగిరిషరీఫ్ మానురు వాగు, విలాయతాండవం చేయడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న 8చెక్ డ్యాంలు వరద పాలు అయ్యాయి. హుజురాబాద్‌లో ఒక చెక్‌డ్యాం-1, కలువపల్లి-1, విలాసాగర్-1, తనుగుల-1, వావిలాల-1, మల్యాల-1, కుమ్మరపల్లి-1, గుంపల బ్రిడ్జి వద్ద-1 చెక్‌డ్యాంలు వరదపాలు అయ్యాయి. అందులో కొన్ని డ్యాంలు పూర్తిగా కొట్టుకుపోగా, అటు పక్క, ఇటు పక్క గండ్లు పడ్డాయి. మరో రెండు డ్యాంలు రెండు, మూడు చోట్ల గండ్లు పడ్డాయి. దీనితో తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన మూడోవ రాష్ట్ర బడ్జెట్‌లో అప్పటి ప్రభుత్వం పంట పొలాలకు నీటి కొరత వేసవిలో లేకుండా పంటలు ఎండిపోకుండా ఈ ప్రాంత రైతుల డిమాండ్ మేరకు కట్టిన చెక్‌డ్యాంలు, ఒక్కసారిగా వరదనీటి తాకిడికి ధ్వంసం అయిపోయాయి. దీనితో వేలాది ఎకరాలలో రైతులకు వేసంగి పంటకు నీరు అందుతాయన్న భరోసా లేకుండా పోయింది. తక్కువ సమయంలోనే ప్రాజెక్టులు వరద తాకిడికి కొట్టుకపోవడానికి ప్రధాన కారణాలు ఇవ్వేనంటూ గ్రామాలలో రైతులు, ప్రజలు, మేధావులు తర్జన, భర్జన చేస్తున్నారు. దానిలో ప్రధానంగా నాణ్యతలోపాలు జరిగాయని ఈ ప్రాంత రైతాంగం గగ్గోలు పెడుతుంది. వాగులపై నిర్మించే చెక్‌డ్యాంలు పట్టిష్టమైన సలాక, సిమెంట్, కంకరతో నిర్థిష్టమైన నాణ్యత ప్రమాణాలకు లోబడి నిర్మాణాలు చేపట్టవల్సి ఉంటుంది. అలాంటిది రాజకీయ నాయకుల అండదండాలతో నచ్చిన కాంట్రాక్ట్ పొందిన బడా కాం ట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రాగానికి పర్సంటేజ్ రూపంలో పెద్ద మొత్తంలో చెల్లింపులు చేసి నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చారని ఈ ప్రాంత మేధావి వర్గాలు బాహటంగా విమర్శస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి, ఆ క్వాలిటీ, క్వాంటిటి స్టీల్, సిమెంట్, కంకర నిర్మాణంలో వాడి ఉంటే ఇంత తొందరగా చెక్‌డ్యాంలు గాలిలో పేలాల మాధిరిగా.. కొట్టుకపొయి ఉండేవి కావని రైతులు ప్రశ్నిస్తున్నారు. గడిచిన ఆరు సంవత్సరాలలో హుజురాబాద్ నియోజకవర్గంలో చెక్‌ధ్యాంల పుణ్యమా అని, వ్యవసాయ బావులల్లో, బోరుబావుల్లో నీరు సమృద్ధిగా లభించి వేసంగి పంటలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని రైతులు వాపోతున్నారు. తక్షణమే హుజురాబాద్ నియోజకవర్గంలో ఆకాల వర్షాలకు వరదనీటిలో కొట్టుకుపోయిన ఎనిమిది చెక్‌డ్యాంలను తక్షణమే వర్షకాలం తర్వాత పున: నిర్మాణం చేయాలని, మరికొన్ని చోట్ల మరమ్మత్తులు చేయాలని ఈ నియోజకవర్గ రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేపడుతున్న పథకాలు ఏవైనా రైతుల చేతికాడికి చేరుతున్నాయా.. లేదా..? అన్న పర్యవేక్షణ.. ప్రభుత్వ అధికారుల్లో లేకుండా పోయిందని, దీనితో రైతులు ప్రతి విషయంలో దళారుల చేతిలో మోసపోతున్నారని, సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెక్‌డ్యాంలు నీటిలో కొట్టుకపోవడం వల్ల మానేరు పరివాహాక ప్రాంతంలో వేసంగి పంటలకు చాలా మేరకు నీటి ఎద్దటి ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది.



**కొట్టుకుపోయిన చెక్‌డ్యాంను పరిశీలించిన ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి..**

హుజురాబాద్ నియోజకవర్గంలో గడిచిన సంవత్సర కాలంలో ఉన్న ఎనిమిది చెక్‌డ్యాంలు వరద నీటిలో కలిసిపోయాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు విలాసాగర్ గ్రామ సమీపాన ఉన్న మానేరు వాగుపై ఉన్న 3కోట్ల రూపాయల విలువ గల చెక్‌డ్యాం, వరద నీటిలో కొట్టుకుపోయిన విషయం విధితమే. మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, జిల్లా కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట జెడ్పీటిసి శ్రీరాం శ్యాంలు కొట్టుకుపోయిన చెక్‌డ్యాంను సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా విప్ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ వరద నీటితో చెక్‌డ్యాంకు గండ్లు పడడం దురదుష్టకరమని, రైతులు ఆవేదన చెందవల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని కౌశిక్‌రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో పలు విధాలుగా ధ్వంసమైన ఎనిమిది చెక్‌డ్యాంలను ఫిబ్రవరి, మార్చి మాసాల కల్లా పున: నిర్మాణం చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని కౌశిక్‌రెడ్డి రైతులకు అభయం ఇచ్చారు. త్వరలోనే అధికారులను పంపి, జరిగిన నష్టాలను అంచనాలు వేయిస్తామని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. చెల్పూర్ పెద్ద చెరువును సందర్శించిన విప్ కౌశిక్‌రెడ్డి, గండ్లు పడిన ప్రాంతాలను బిఆర్‌ఎస్ నేత సురేందర్‌రెడ్డి తీసుకువెళ్లి పరిశీలించారు. చెల్పూర్ చెరువు నాలుగు మత్తళ్లను రెండు చెరువుల మధ్య ఉన్న లింక్ కాల్వను వరద తాకిడికి తట్టుకునే విధంగా అధికారులతో పరిశీలన జరిపించి తగిన నిర్మాణం చేపడుతామని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆయన వెంట హుజురాబాద్ చైర్మన్ గందె రాధిక, ఎంపిపి ఇరుముల్ల రాణి, పలువురు బిఆర్‌ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచున ప్రయాణం

## - మరమ్మత్తుల్లో జాప్యం





**చందుర్తి, ప్రభాతవార్త:** గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు చందుర్తి మండలంలోని ప్రధాన రహదారులు వర్షానికి కొట్టుకుపోవడంతో ప్రయాణికులు ఈ రహదారిపై ప్రయాణం చేయడానికి జంకుతున్నారు. మండలంలో ఎన్గల్ గ్రామంలో భారీ వర్షానికి బ్రిడ్జీ వద్ద రహదారి కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. అలాగే బండపల్లి గ్రామంలో బాపుసాయిపేట గ్రామానికి వెళ్లే కల్వర్టు వద్ద భారీ వర్షానికి రహదారి కోతకు గురైంది. అలాగే సనుగుల గ్రామంలో దేవుని తండాకు వెళ్లే రహదారి పెద్దమ్మ ఆలయం వద్ద కోతకు గురైంది. జోగాపూర్ గ్రామంలో ఎల్లమ్మ గుడి ప్రాంతంలో కల్వర్టు వద్ద రహదారి కొట్టుకుపోయింది. వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు నాలుగు గ్రామాల్లో ప్రధాన రహదారులు కోతకు గురి కాగా రహదారులను మరమ్మత్తు చేసే నాథుడే కరువయ్యాడు. కేవలం ఎన్గల్ గ్రామంలో కల్వర్టు వద్ద రోడ్డుకు తాత్కలిక మరమ్మత్తులు చేపట్టారు. గత సంవత్సరం కూడా ఈ రహదారులు వర్షానికి కొట్టుకుపోగా నెలల తరబడి అనంతరం మరమ్మత్తులు చేపట్టారు. గత సంవత్సరం ఈ రహదారుల్లో పలువురు ప్రమాదాలకు గురయ్యారు. ఆర్‌అండ్‌బి శాఖలో నిధులు లేకపోవడంతో పనుల్లో ఆలస్యం అవుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి రహదారులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జగరకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. విషయమైనా ఆర్‌అండ్‌బి ఎఈ సతీష్‌ను ప్రభాత వార్త వివరణ కోరగా చందుర్తి మండలంలో నాలుగుగ్రామాల్లో రహదారులు వర్షానికి దెబ్బ తిన్నాయని, రహదారుల మరమ్మత్తులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇందులో మొదటి ప్రాధాన్యతలో ఎన్గల్ గ్రామ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రెండవ దశలో మిగతా గ్రామాల్లో రోడ్లకు మరమ్మత్తులు చేపడుతామని అన్నారు.

# అన్నారంలో తల్లిపాల వారోత్సవాలు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం చల్మెడ ఆసుపత్రి, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చల్మెడ వైద్యులు శ్రీదేవి, గ్రామసర్పంచ్ బొట్ల కిషన్, ఐసిడిఎస్ సిడిపిఓ సరస్వతి పాల్గొని మాట్లాడుతూ గర్భిణిలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకున్నప్పుడే పిల్లలు ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణిలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. అనంతరం సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజమౌళి, అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిల్, హెచ్ఓడి రమ్య, సంగీత, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్, చల్మెడ మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన నూతన స్పెషల్ డిప్యూటి కలెక్టర్, ఆర్డీవో

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** నూతన డిప్యూటి కలెక్టర్, ఆర్డివో పదోన్నతి పొందిన సిరిసిల్ల భూసేకరణ ప్రత్యేక డిప్యూటి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పి సదానందం, వేములవాడ నూతన ఆర్డీవో మధుసూదన్ బుధవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రభావంతంగా ప్రజల చెంతకు చేరేలా తమ వంతు కృషి చేయాలని సూచించారు.



# అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలి

## - ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతిపత్రం ఇచ్చిన అంగన్వాడీలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌లకు వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో తమ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని వారిని కోరారు. 1975 సంవత్సరం నుండి ఐసిడిఎస్ డిపార్ట్‌మెంట్‌లో తాము పనిచేస్తున్నామని, మాతా శిశు సంక్షేమం కొరకు నియమించిన తమను హెల్త్, రెవెన్యూ, మండల డిపార్ట్‌మెంట్, ఎలక్షన్ కమీషన్ తదితర డిపార్టుమెంట్లు పనులు అదనంగా తమతో చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 14 రకాల రికార్డులు, ఆన్లైన్ సేవలు, బిఎల్వో డ్యూటీలతో విధులు నిర్వహిస్తున్న తమకు ప్రస్తుతం టీచర్ రూ.13500లు, మినీ టీచర్‌కు, ఆయాకు రూ.7800లు వేతనం మాత్రమే ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, పిల్లల చదువులు, హాస్పిటల్ ఖర్చులు భారీగా పెరిగిన నేపథ్యంలో వేతనం సరిపోక తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, విద్యార్హతలను బట్టి ఐసిడిఎస్ తోపాటు ఇతర ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు కల్పించాలని వారు కోరారు. సర్వీసు సీనియార్టీ ప్రకారం గ్రేట్-2 సూపర్ వైజర్ పరీక్షలకు వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు వేతనాలు సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు, వేతనాలు అందించాలన్నారు. గ్రాడ్యూటీ సౌకర్యంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని, మరణించిన టీచర్లకు, హెల్పర్లకు రూ.10 లక్షల భీమా కల్పించి, దహన సంస్కారాలకు రూ.30 వేలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, స్టేషనరీ అందించాలని కోరారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రద్దు చేసిన టిఎ-డిఎలు 2016 నుంచి చెల్లించాలని సెంటర్స్ బలోపేతం చేసేందుకు 0 నుండి 5 సంవత్సరాల పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 5జి స్పీడ్‌తో కూడిన సెల్ ఫోన్లు అందించాలని, నెట్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ ఆయాలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని, కనీస వేతన చట్టం ప్రకారం రూ.26 వేలు ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, దయావతి, నీలవేని, రజని, వప్రియ, మాధవి, కళావతి, అంజమ్మ పాల్గొన్నారు.





కరీంనగర్ వార్త

# శ్రమశక్తి టిప్పర్ డ్రైవర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** శ్రమశక్తి టిప్పర్ డ్రైవర్ అసోసియేషన్ సమావేశం బుధవారం అధ్యక్షుడు చందు, ప్రధాన కార్యదర్శి అభిలాష్‌ల ఆధ్వర్యంలో నగరంలోని హోటల్ తారక సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్‌ని అసోసియేషన్ గౌరవ సలహాదారుగా, గుంజపడుగు హరిప్రసాద్‌ని గౌరవ సలహారునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూల.. శ్రమశక్తి టిప్పర్ డ్రైవర్ అసోసియేషన్ యొక్క అభివృద్ధి కోసం అన్ని విధాల నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శేఖర్, కుమార్, అంజి, మహేష్, అజయ్, మోహన్, కృష్ణ, శ్రీను, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తెగిపోయిన కాలువ మరామ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి

**- ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ చొరవ తీసుకోవాలి**

**- భారతీయ జనతా పార్టీ నాయకుల డిమాండ్**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన బారీ వర్షాలకు చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామ సమీపంలోని మిడ్ మానేర్ కాలువ దెబ్బతిని తెగిపోయి పొలాలు, వ్యవసాయ బావులు మునిగి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, నాణ్యత లోపంతో తెగిపోయిన కాలువ మరామ్మత్తు పనులను వెంటనే చేపట్టి సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు చొరవ తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి కోరారు. రైతుల ఆవేదన మేరకు తెగిన కాలువను, మునిగిన వ్యవసాయ బావులను, పంట పొలాలను బుధవారం రోజున భారతీయ జనతా పార్టీ నాయకులు సందర్శించారు. కాలువ మరామ్మత్తు పనులను వెంటనే పూర్తి చేసేలా ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దుడ్డెల లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, నాయకులు వంగర మల్లేశం, గంద్రతు రామయ్య, రవీందర్, రాజేందర్, సంపత్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే సిఎం కేసీఆర్ లక్ష్యం

**- అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలి**

**- ప్రతిరోజు అధికారులు పరిశీలించుకోవాలి - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం వంజరిపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి బుధవారం శంకుస్థాపన చేసి,గ్రామంలో రూ.15 లక్షలతో సిసిరోడ్లు,డ్రైనేజి నిర్మాణానికి భూమిపూజ చేసి,1 లక్షతో బోర్ ఏర్పాటుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,అదనపు కలెక్టర్ దివాకర్.రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి జగిత్యాల నియోజకవర్గంలో 19 నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారన్నారు.ప్రతి గ్రామానికి గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు,గ్రామంలో అన్ని సంఘ భవనాలకు నిధుల మంజూరు చేయడం జరిగిందన్నారు.చిన్న గ్రామ పంచాయతీకి సైతం రాష్ట్రంలో కోట్లలో నిధులు అభివృద్ధి,సంక్షేమ పథకాలకు వెచ్చించడం జరిగింది.గ్రామంలో 131 మంది యాదవులను 2600 గొర్లను పంపిణీ చేయడం జరిగింది.రైతుబంధు పథకం ద్వారా రైతుల ఖాతాల్లో 3 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగింది.గ్రామంలో 5 గురు రైతులు వివిధ కారణాలతో మరణిస్తే రైతుభీమా ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున రూ.25 లక్షలు మంజూరుచేశామని అన్నారు.ప్రపంచంలో ఎక్కడా రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఇస్తున్నామని అన్నారు.గ్రామంలో 15 మందికి కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లబ్దిపొందారని,గ్రామంలో 360 కరెంటు మోటర్లకు ఉచిత నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని, పల్లె ప్రగతి కార్యక్రమంతో పల్లెలు పచ్చదనం, పరిశుభ్రత సాధ్యం అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్, సర్పంచ్ సేకుల రజితగంగారాం,ఉప సర్పంచ్ ప్రణవి,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,మాజీ ఎంపిటిసి కుడుకల లక్ష్మణ్,సర్పంచుల ఫోరం చెరుకు జాన్,నాయకులు నరేష్, మల్లారెడ్డి, తిరుపతి, రాజన్న, తిరుపతి, ప్రకాష్, దనేశ్వర రావు,రాజు, గంగారెడ్డి, ఎంపిడివో రాజేశ్వరి, ఎంపివో రవిబాబు,ఎఈ రాజమల్లయ్య, ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీవర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- రైతు,ప్రజాసంఘాల నాయకుడు పోలాడి రామారావు**

**మానకొండూర్, ప్రభాతవార్త :** ఇటీవల భారీ వర్షాలకు పెద్ద ఎత్తున పంటనష్టంతోపాటు,ఇండ్లు కూలిపోయాయని వెంటనే ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు,ప్రజాసంఘాల నాయకుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. మండలంలోని రైతు ప్రజా సంఘాల



నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు ప్రజాసంఘాల నాయకులతో నల్గొండ, భూపాలపల్లి, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలో తాము పర్యటించి వర్షాలతో అతలాకుతలమైన బాధిత కుటుంబాలను ఓదార్చి వారితో మాట్లాడి క్షేత్రస్థాయిలో భారీ వర్షాలకు చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లు తెగిపోయి రైతుల పొలాల్లో వేలాది ఎకరాల్లో ఇసుక మేట వేయడం తీవ్రంగా పంటనష్టం జరిగిందన్నారు. ఇండ్లు కూలిపోవడం, అనేక రోడ్లు దెబ్బతినడం, ప్రాణనష్టం జరిగిన పలు గ్రామాలలో సందర్శించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైతాంగాం సాగుచేసిన వరి, పత్తి, మొక్కజొన్న, మిరప తోటలు, కూరగాయల తోటలు దాదాపు 15లక్షల ఎకరాల్లో పంటలు కొటుకొనిపోయాయని తెలిపారు. పంటనష్టపోయిన రైతాంగానికి ఎకరానికి కనీసం 30వేల రూపాయల చొప్పున చెల్లింపులు చేయాలని, ఉచితంగా ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లుకూలిపోయిన వారికి గృహలక్ష్మి పథకం కింద వెంటనే ఇళ్లు మంజూరుచేసి, మరణించిన వారి కుటుంబానికి 25లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు. జనావాసాల్లో అంటు వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వరదల కారణంగా తెగిన చెరువు గట్లను, చెక్‌డ్యామ్‌లను వెంటనే పున:నిర్మించాలని, రహదారులను వెంటనే యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు క్షేత్రస్థాయిలో ఉండి బాధితులకు అండగా ఉండాలని ఇజ్ఞప్తిచేశారు. రాష్ట్రంలో పంటల భీమా పథకం అమలులో లేకపోవడంతో రైతాంగానికి తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. ఇప్పటికైన సర్వే నెంబర్ ఆధారంగా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# తొలిమెట్టు శిక్షణను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించిన తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకులు సువర్ణవినాయక్, రవిప్రకాష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు మాట్లాడుతూ ప్రాథమిక విద్యను భలోపేతం చేయడానికి తొలిమెట్టు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు, వర్క్‌బుక్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులకు లెసెన్స్ ప్లాన్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి వై.జనార్ధనరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించేలా న్యాయమైన విద్య, క్రమశిక్షణను ఉపాధ్యాయులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యశాఖ అధికారి యం.మధుసూదన్‌చారి, జిల్లా క్వాలిటీ సమన్వయ కర్త కె.అశోక్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు లక్ష్మణ్‌రావు, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ గ్రామపంచాయతీ కార్మికుడు ఆరెపల్లి పోచయ్య, మండలంలోని శ్రీనివాస్‌నగర్ బీజేపీ పోలింగ్ బూత్ ప్రధానకార్యదర్శి కూన కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మండల బీజేపీ నాయకులు మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. బీజేపీ మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50కిలోల బియ్యాన్ని పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, లక్ష్మణాచారి, మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కోంద్ర సురేష్, శ్రీనివాస్‌బూత్ అధ్యక్షుడు శానకొండ రవి, దురుముట్ల వీరస్వామి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలకు లయన్స్ క్లబ్ రాజేశ్వరి ఆధ్వర్యంలో రూ.65వేల విలువగల కంప్యూటర్‌ను బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతికి అందజేశారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో 20వేప మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రాజేశ్వరి, సభ్యులు సంగీత, స్వాతిరెడ్డి, రాజిరెడ్డి, కోదండ రాములు, లక్ష్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రాణపాయస్థితిలో ఉన్న పాత్రికేయున్ని కాపాడిన మనసున్న ఈటల

**-నాడు క్యాన్సర్‌తో భార్య మృతి - నేడు మంచాన పడ్డ పాత్రికేయుడు -రోడ్డున పడ్డ కుటుంబం**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:




అసలే నిరుపేద కుటుంబం.. ఆపై పాత్రికేయ వృత్తి.. చాలిచాలని జీవితం.. అందులో అనారోగ్యాలపాలై.. క్యాన్సర్ వ్యాధితో ఆనాడు భార్య మృతి చెందగా, మూడు సంవత్సరాలకే ఇద్దరు పిల్లల్ని సాకుతూ, వెన్నుపూసలో గడ్డ ఏర్పడి " స్పైనల్ కాట్ " దెబ్బతినడంతో రక్తప్రసరణ ఆగిపోయి కాళ్ళు, చేతులు చచ్చిపడిపోవడంతో మంచాన పడి, ప్రాణాపాయస్థితిలో ఉన్న గీస ఉదయ్‌కుమార్ అనే నిరుపేద పాత్రికేయునికి అత్యంత ఖరీదైన వైద్యం చేయించిన మనసున్న మహారాజు, మానవత్వం నిలువెత్తున నింపుకున్న నియోజకవర్గ శాసన సభ్యుడు ఈటల రాజేందర్, పాత్రికేయుని ప్రాణాలు కాపాడిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కొత్తపల్లికి చెందిన ఉదయ్‌కుమార్ గత 25సంవత్సరాలుగా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వివిధ ఛానల్‌లలో పనిచేస్తున్నాడు. 2003లో వీణవంక మండలానికి చెందిన పద్మను వివాహం చేసుకున్నాడు. ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చిన పద్మ కొంత కాలానికి క్యాన్సర్ వ్యాధి భారినపడడంతో ఆ వ్యాధి చికిత్స కోసం కాస్తో, కూస్తో ఉన్న ఆస్తులను అమ్ముకుని వైద్యం చేయించిన ఆమె 2018లో మృతి చెందింది. అనంతరం ఇద్దరు మగపిల్లలను సాకుతూ కాలం గడుపుతున్న ఉదయ్‌కుమార్‌కు దురదృష్టం వెంటాడుతూనే వచ్చింది. 2021లో ఒక్కసారిగా అనారోగ్యానికి గురైన ఉదయ్‌కుమార్‌ను వరంగల్‌లో రోహిని ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించి మెడ భాగంలోని వెన్నుపూసలో గడ్డ ఏర్పడిందని డాక్టర్లు నిర్ధారించారు. డాక్టర్ల సిఫారసు మేరకు అప్పులు చేసి, రెండు సంవత్సరాల కాలంలో కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్, హైదరాబాద్ నిమ్స్, హైదరాబాద్ కిమ్స్, హైదరాబాద్ కాంటినెంటల్ హాస్పిటల్‌లో 10లక్షలకు పైగా అప్పులు చేసి, స్నేహితులు, దాతలు ఇచ్చిన ఆర్థిక సహకారంతో ఎన్ని చేసిన ఉదయ్‌కుమార్ ఆరోగ్యం కుదుట పడలేదు. సమాజంలో పాత్రికేయునిగా మంచిపేరు ఉన్న ఉదయ్‌కుమార్, అనారోగ్యంతో చావుబతుకుల మధ్య మంచాన పడి, కొట్టుమిట్టాడుతున్న వార్త మాజీ మంత్రి, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ చెవిన పడడంతో గత మార్చి నెలలో ఈటల రాజేందర్ ఉదయ్‌కుమార్ ఇంటికి వెళ్ళి, పరామర్శించి కొంత ఆర్థిక సహాకారాన్ని అందించారు. ఆయన మెడికల్ రిపోర్ట్‌లను పరిశీలించిన ఈటల రాజేందర్, నెలరోజుల వ్యవధిలోనే కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు సిటీలో ఉన్న నిమ్‌హాన్స్ (నేషనల్ ఇన్స్టూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ న్యూరో సైన్స్) ఆసుపత్రికి ఈటల రాజేందర్ తనకు ఉన్న పరపతితో సిఫారసు చేయించారు. దేశంలోనే ఈ ఆసుపత్రి స్వయం ప్రతిపత్తితో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తుంది. ఈ అరుదైన చికిత్స మన రాష్ట్రంలో పేరున్న ఆసుపత్రిలో చేయించాలంటే సుమారు 25లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలపడంతో ఉదయ్‌కుమార్ చేతిలో చిల్లిగవ్వలేక ఇంట్లోనే ఉండిపోయాడు. ఆ విషయం తెలుసుకున్న ఈటల రాజేందర్ ఏప్రిల్ 1వ తారీఖున బెంగుళూర్‌లోని నిమ్‌హాన్స్ ఆసుపత్రిలో చేరమని, ఈటల రాజేందర్ సిఫారసు చేయగా, ఆ మేరకు బెంగుళూర్ తరలివెళ్లారు. ఈటల రాజేందర్ సూచనల మేరకు అక్కడి హాస్పిటల్ వైద్యులు ఉదయ్‌కుమార్‌ను అడ్మిట్ చేసుకున్నారు. రెండు రోజుల తర్వాత ఆపరేషన్ నిర్వహించి గడ్డను తొలగించారు. 27రోజుల పాటు బెంగుళూర్ నిమ్స్ హాన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందిన ఉదయ్‌కుమార్ ప్రాణాప్రాయ స్థితి నుండి బయటపడి కొత్తపల్లి చేరుకున్నాడు. ప్రస్తుతం ఉదయ్‌కుమార్‌కు నిత్యం ఫిజీతెరపీతో పాటు నెలకు 5వేల విలువ చేసే మందులు వాడవల్సి ఉండడంతో కొంత వరకు మనస్సున్న మహారాజులు సహాయం అందించారు. ఇద్దరు కుమారులు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఒకరు డిగ్రీ చదువుతుండగా, మరోకరు పదోవ తరగతి చదువుతున్నారు. పూటపూటకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పాత్రికేయుని కుటుంబాన్ని కనీసం మండల వరకైనా రాష్ట్ర ప్రభుత్వం రోడ్డున పడ్డ ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పాత్రికేయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఉదయ్‌కుమార్ ప్రాణాలను కాపాడిన ఈటల రాజేందర్‌ను నియోజకవర్గంలోని పాత్రికేయుల కుటుంబాలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు, మేధావి వర్గాలు, ఉద్యోగ వర్గాలు ఈటల రాజేందర్ చేసిన సహాయానికి చేతులెత్తి మొక్కుతున్నారు.

## నెరవేరని కొండగట్టు ఆలయంకు 100 కోట్ల హామీ....!!!

**- మాజీ మంత్రి సుద్దాల దేవయ్య**

మల్యాల, ప్రభాత వార్త:



ఆలయాల అభివృద్ధికి పాటుపడతామని చెప్పన్నా కేసీఆర్ ప్రభుత్వం హామీలు తప్ప అమలు చేయడంలో శ్రద్ధ లేదని మాజీ మంత్రి బిజెపి నాయకులు సుద్దాల దేవయ్య అన్నారు. బుధవారం ఆయన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని మల్యాల, కొడిమ్యాల, గంగాధర, రామడుగు, బోయినపల్లి, చొప్పదండి మండలాల బిజెపి అధ్యక్షులతో కలిసి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి సిఎం ప్రకటించిన 100 కోట్లు హామీ ఇంత వరకు నెరవేరకపోవడం బాధాకరమని, ఒట్టిపై ఉన్న శ్రద్ధ హామీలపై లేకపోవడం, ఎన్నో ఏళ్ళుగా భక్తులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి అన్ని వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా బిజెపి పార్టీ బూత్ స్థాయి నుండి బలోపేతంగా ఉందని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంజన్న సన్నిధిలో రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి శ్రీ స్వామివారి ఆశీస్సులకై ప్రత్యేక పూజలు జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ కుమార్, రేగులపల్లి రవీందర్ రెడ్డి, కోలా అశోక్, సుదర్శన్ రెడ్డి, గండి రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డిలతో పాటు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## కల్వల ప్రాజెక్టు తొందరగా మరమ్మత్తు చేసి మా కుటుంబాలను ఆదుకోవాలి

శంకరపట్నం, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత పది రోజులుగా కురిసిన వర్షాలకు శంకరపట్నం మండలం కల్వల ప్రాజెక్టు గండి పడిందని, పనులు తొందరగా ప్రారంభించాలని బుధవారం కల్వల మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు గద్దపాక మాజీ ఎంపిటిసి, ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు, గ్రామ మత్స్యకార్మిక సంఘం నాయకులు భూమ సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... శంకరపట్నం మండలంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కల్వల ప్రాజెక్టు నీటి ఉధృతి ఎక్కువప్రాజెక్టు గండిపడి ప్రాజెక్టులో నీటితో పాటు అందులో నిలువగా ఉన్న చేపలు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మత్స్యకారులకు ఉపాధి కోల్పోయారని, గండి పడిన సమాచారాన్ని తెలుసుకున్న మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గోపి, పోలీస్ కమీషనర్ ఎల్. సుబ్బారాయుడు, ఇరిగేషన్ శాఖ జిల్లా అధికారులతో పాటు మండల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారని, కల్వల ప్రాజెక్టు ను పరిశీలించిన పాలకులు అధికారులు తక్షణమే స్పందించి కల్వల ప్రాజెక్టు మరమ్మత్తు పనులను చేపట్టాలని కల్వల మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారికి, మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రాలను అందజేశామని పేర్కొన్నారు.



పాలకులు, అధికారులు స్పందించి తక్షణమే కల్వల ప్రాజెక్టు పనులను ప్రారంభించి మత్స్య కార్మిక కుటుంబాలను, రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు భూమా రవీందర్, నాయకులు భూమ సంపత్, శ్రీనివాస్, తిరుపతి, రెడ్డి రాజయ్య, చించు రవి తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

మల్యాల, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ బీడీ కమిషన్ ఏజెంట్లకు కూడా ఆసరా పెన్షన్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మల్యాల మండల కేంద్రంలో బీడీ కమిషన్ ఏజెంట్లు సిఎం కేసీఆర్ చిత్రపటానికి స్థానిక అంగన్ బజార్ వద్ద పాలాభిషేకం నిర్వహించారు. బీడీ పరిశ్రమ సన్నగిల్లిన తరుణంలో ఆసరా పెన్షన్ వల్ల బీడీ కమీషన్ ఏజెంట్ల జీవితాలతో వెలుగు నిండనున్నట్లు వారు కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల సర్పంచ్ సుదర్శన్, జిల్లా బీడీ కమిషన్ ఏజెంట్ల సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి, నాయకులు ముల్క మల్లయ్య, సామల దేవరాజం, గాజుల రాములు, బొగబక్కన్న, దూస దేవరాజ్యం, బొట్ల రాజేశం, చెన్నాక శంకర్, బొమ్మకంటి గంగాధర్ తో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కారెక్కిన రజక సంఘం పట్టణ కార్యదర్శి

జమ్మికుంట, ప్రభాత వార్త:



రజక సంఘం జమ్మికుంట పట్టణ కార్యదర్శి ముప్పు రాయబోస్ కారెక్కారు. జమ్మి కుంట పట్టణ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో కృష్ణ కాలనీ 27వ వార్డుకి చెందిన జమ్మికుంట పట్టణ రజక సంఘం కార్యదర్శి ముప్పు రాయబోస్ కి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాయబోస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గాజుల భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ వార్డు ప్రెసిడెంట్ గజంగి వీరస్వామి, సీనియర్ నాయకులు మైస మహేందర్, మహిళా ప్రెసిడెంట్ నల్ల కోమల, మోరే జాన్, గుండ్ల రమేష్, బొట్టుపల్లి ఆత్మ రావు, సుదర్శన్, హరిహసన్, రమేష్, ప్రవీణ్, పాషా, కపిల్, దిలీప్, దేవరాజ్, కుమార్, మధుకర్, ఓం ప్రకాష్, ప్రకాష్, కీర్తన్, భవీన్, మధుకర్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన తహశీల్దార్ కు కార్యాలయం సిబ్బంది ఘన సన్మానం

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండల తహశీల్దార్ గా విధులు నిర్వహించి, డిప్యూటి కలెక్టర్ గా పదోన్నతి పొందిన గూడూరి శ్రీనివాస్ రావును శంకరపట్నం డిప్యూటి తహ శీల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారంఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డిప్యూటి తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ.... శంకరపట్నం తహశీల్దార్ గా విధులు నిర్వహించిన గూడూరి శ్రీనివాస్ రావుకు ప్రభుత్వం డిప్యూటి కలెక్టర్ గా పదోన్నతి కల్పించి, బదిలీ చేయగా శంకరపట్నం తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, మండల విఆర్ఏల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి పదోన్నతి పొందిన డిప్యూటి కలెక్టర్ శ్రీనివాస్ రావుకు ఘన సన్మానం ఏర్పాటు చేసి పూలమాలలతో శాలువాలతో సన్మానం చేసి వీడ్కోలు పలికినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కె. లక్ష్మారెడ్డి, అరుణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీలత, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, విఆర్ఏల సంఘం అధ్యక్షులు దేవిడ్, విఆర్ఏలు రాజు, సుమలత, సత్తయ్య, తిరుపతి, రాజు, శ్రీనివాస్, సమ్మయ్యతో పాటు అన్ని గ్రామాల విఆర్ఏలు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో వేగం పెంచాలి

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో వేగం పెంచాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సిఎంఎ ప్లాన్ గ్రాంట్స్, డిఎంఎఫ్‌టి, ఎస్‌డిపి తదితర నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బంగి అనిల్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీతో కలిసి మున్సిపల్, ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్, టిఎస్ఇడబ్ల్యూఐడిసి తదితర శాఖల ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాదించిన అభివృద్ధి పనిని పూర్తి చేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వస్తే సమస్యలు పరిష్కరించి, త్వరగా పూర్తి చేయించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సీనియర్ సిటిజన్ హాల్స్, మహిళా కమ్యూనిటీ హాల్‌లకు వెంటనే స్థలం చూపించి పని పూర్తి చేయించాలని అన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నీ ఆయా కాంట్రాక్టర్లను సంప్రదించి, త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులలో జాప్యం జరిగిన అంచనాలు పెరిగిపోయిన నేపథ్యంలో తిరిగి కొత్త అంచనాలతో షార్ట్ టెండర్లు పిలిచి పనులు అప్పగించాలని ఆదేశించారు. సిఎంఎ ప్లాన్ గ్రాంట్స్, డిఎంఎఫ్‌టి, ఎస్‌డిపి నిధులతో ప్రతిపాదించిన పనుల పురోగతిని ఒక్కొక్కటిగా సమీక్షించారు. ఆగస్టు 15లోగా అన్ని పనులు ప్రారంభం కావాలని, ప్రారంభం అయిన పనులు పూర్తి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి ఆగస్టు 15లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో చెడిపోయిన రోడ్లను పునరుద్ధరించడానికి అంచనాలురూపొందించి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సకాలంలో పనులు పూర్తి చేస్తే కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా త్వరగా చెల్లించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అదరుణ శ్రీ అన్నారు. పనులు పూర్తి చేయడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని కాంట్రాక్టర్‌లను కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, కల్వచర్ల క్రిష్ణవేణి, జనగామ కవిత సరోజిని, రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ ఎఫ్‌ఫసిఎ సుచరణ్, ఆర్అండ్‌బి అధికారులు నర్సింమ చారి, జాఫర్, జావిద్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు శంకరయ్య, రాజ్‌కుమార్, శ్రీనివాస్, టిఎస్ఇడబ్ల్యూఐడిసి అధికారులు విన్సెంట్ రావు, నరేష్, కాంట్రాక్టర్లు మహేందర్ గౌడ్, రవీందర్ రెడ్డి, కృఫాకర్ రావు, రజనీకాంత్ తదితరులున్నారు.

# కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కలగానే మిగిలిన డబుల్ బెడ్ రూం ఇండ్లు

**- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజక వర్గాల్లో డబుల్ బెడ్ రూంల సందర్శనలో భాగంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి పెద్దపల్లి ఇంటి నుంచి బయటకు వెళ్లే సందర్భంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడాన్ని రామక్రిష్ణా రెడ్డి తెలంగాణ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడిచినప్పటికీ పేదలకు డబుల్ బెడ్ రూంలనేవి కలగానే మిగిలిపోయాయని, ఇప్పటికైనా లాటరీ ద్వారా ఎంపికైన వారందరికీ డబుల్ బెడ్ ఇల్లు అందజేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ డబుల్ బెడ్ రూం ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే నిధులు 200 కోట్ల రూపాయలు ఎప్పుడో వడుదల చేశారని, రాష్ట్ర ప్రభుత్వం ఆ డబ్బులను పక్క తోవ పట్టించారని తెలియజేశారు. అర్హులైన పేదలందరికీ ఎలక్షన్ల కంటే ముందే రెండు పడకల ఇంటిని అందజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే పేదలు అందరికీ డబుల్ బెడ్ రూం అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కన్నం అంజయ్య, ఠాకూర్ రామ్ సింగ్, పిన్నింటి రాజు, కొంతం శ్రీనివాస్ రెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస రావు, పర్స సమ్మయ్య, జంగ చక్రధర్ రెడ్డి, చిలివేరు ఓదెలు, ఎండి.ఫహీం, నారాయణ స్వామి, పల్లె సదానందం, కె.రమేష్, పెంద్యాల కరుణాకర్, కుమార్, కాశనగట్టు విజయ్, తూముల మల్లారెడ్డి, పొన్నం చంద్రయ్య, రాజేశ్వర్ రెడ్డి, సుల్తానాబాద్, ఎలిగేడు, కాల్వ శ్రీరాంపూర్ నాయకులు మరో వంద మంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పురస్కారాల ఎంపికకు దరఖాస్తు ఆహ్వానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



స్వాతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సేవా భారతి, తెలుగుతేజం జాతీయ స్థాయి పురస్కారాల ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ స్థాపక అధ్యక్షులు డాక్టర్ ఇఎస్ఎస్ నారాయణ మాస్టర్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలోని మారుమూల గ్రామాలలో, పట్టణాలలో మట్టిలో మాణిక్యాల్లో దాగి ఉన్న సమాజ సేవకుల, ఉపాధ్యాయుల, వైద్యుల, కళాకారుల, కవుల, రచయితల, క్రీడాకారుల, విద్యావంతుల, కార్మికుల, కర్షకుల సేవలను, ప్రతిభను గుర్తించి వారికి సేవా భారతి జాతీయ పురస్కారాన్ని, తెలుగు తేజం రాష్ట్ర స్థాయిు పురస్కారాన్ని ఇవ్వనున్నామని అన్నారు. సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, వృద్ధుల, వికలాంగుల, విద్యా, వైద్యం, సాహిత్యం, సంగీతం, నృత్యం, కళలు, క్రీడలు, కరాటే, ఆధ్యాత్మికం, వ్యవసాయం, ఉపాధి కల్పన, నాటక రంగం, టివి సినీ రంగాలలో సేవలందిస్తున్న వారు, ప్రతిభావంతులు పురస్కారాల ఎంపిక కోసం వారి సేవలను, ప్రతిభను గురించి తెలియజేసే సర్టిఫికేట్స్, ఫోటోలు, పత్రిక క్లిప్పింగ్స్ జిరాక్స్ కాపీలతోపాటు 4 పాస్ పోర్టు సైజ్ ఫోటోలను దరఖాస్తుకు జత చేసి ఆగస్టు 8లోపు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ డోర్ నెంబర్ 1-20-164 గోకుల్నగర్ వెంకటాపురం, తిరుమలగిరి సికింద్రబాద్ 15 చిరునామాకు పోస్టు పంపాలని కోరారు. మరిన్ని వివరాలకు 9652347207ను సంప్రదించాలని ఆయన కోరారు.

# గుర్తింపు లేని పార్టీలో కొనసాగలేము

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీలో సీనియర్లకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి తీరుకు నిరసనగా, ఈ నెల 4న రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలువాక రాజయ్యతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజమల్లు మాట్లాడుతూ మనోహర్ రెడ్డి గెలుపు కోసం గత ఎన్నికల్లో కృషి చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ పార్టీలో తనకు సరైన గుర్తింపు ఇవ్వకుండా, పార్టీకార్యక్రమాలకు పిలవకుండా అవమానించడం జరిగిందని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిస్థితిలో మార్పు లేదని అన్నారు. పార్టీ మారకుండా ఉండేందుకు పలువురితో ఒత్తిడి చేయించినట్లు వివరించారు. తనతోపాటు నియోజక వర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# సుల్తాన్‌పూర్ లో గాలికుంటు టీకాలు పంపిణీ

ఎలిగేడు, ప్రభాతవార్త :

ఆవులకు,గేదెలకు గాలికుంటు వ్యాధులు రాకుండా ప్రభుత్వం ఉచితంగా టీకాలను పంపిణీ చేస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలిగేడు పశువైద్యాధికారి యూన్సీ తెలిపారు. బుధవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో 255 ఆవులు,గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సమ్మయ్యలతో పాటు రైతులు పాల్గొన్నారు.




# గోదావరిఖని టెంట్ హౌస్ అసోసియేషన్ ఎన్నికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లోబుధవారం గోదావరిఖని టెంట్ హౌస్ అసోసియేషన్, సహకార సంఘం ఎన్నికలు జరిగాయి. ఎన్నికలకు కన్వీనర్‌గా తోడేటి నాగయ్య, ఎండి.అంకూష్ వ్యవహరించారు. మొత్తం 70 ఓట్లకు గాను పంజా శ్రీనివాస్‌కు 38 ఓట్లు, నూతి తిరుపతికి 32 ఓట్లు పడ్డట్లుగా కన్వీనర్లు, ఏజంట్లు దశరథం, మొగిలోజు కృష్ణమాచారి తెలిపారు. అధ్యక్షునిగా ఎన్నికైన పంజా శ్రీనివాస్‌ను సంఘం సభ్యులు అభినందించారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నూతనంగా ఎన్నికైన పంజా శ్రీనివాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో కోటేష్ గౌడ్, పోచంపల్లి శ్రీనివాస్, గాజంగి సంపత్, మంచాల రాజన్న, ఎనగంటి రాములు, పొట్లపల్లి నర్సయ్య, చింతకింది శ్రీనివాస్, మునిగంటి చీరాలు తదితరులున్నారు.

# పోషణ ఆరోగ్య అవగాహన సదస్సులు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి, మర్రిగడ్డ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోషణ ఆరోగ్య అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌లు న్యాత విజయ జార్జి, నేతికుంట జలపతి మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విహెచ్ఎస్ ఎన్డి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలకు వివరించారు. ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రసాన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమేష్ బాబు, నరేష్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక, విజయ, ఆరోగ్య సిబ్బంది వజ్ర, మర్రిగడ్డ ఉప సర్పంచ్ వెంకట రెడ్డి, బాల్ రెడ్డి, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

# టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలను ఎస్అండ్‌పిసి ఫిట్ సెక్రటరీ రొడ్డ సంపత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డితో కేక్‌కట్ చేయించి, గజమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ దొంత కుమార్, ఎస్.రవీందర్, దేవేందర్ రెడ్డి, జి.కరుణాకర్, పెనుమల్ల శ్రీనివాస్, ఫలితం శ్రీనివాస్, మిట్టపల్లి కుమారస్వామి, మంద మహేందర్, ఎండి.అస్లాం, పూస శ్రీనివాస్, కంది రవి, కె.రాజమౌళి తదితర సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల పోరాట విజయం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల పోరాట విజయం సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సిపిఐఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను, అందులో పని చేస్తున్న కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తూ తెలంగాణ క్యాబినేట్ చేసిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇదే పోరాట స్ఫూర్తిని భవిష్యత్‌లో సైతం కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్, ఆడెపు శంకర్, సికిందర్, ఇనుగాల రాజేశ్వర్, గుమ్మడి వెంకన్న, తీగుట్ల రాములు, కలువల రాయమల్లు తదితరులున్నారు.

# పంచాయతీ కార్మికులకు బిజేపి నాయకుల మద్దతు

రామడుగు ప్రభాతవార్త:



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని కోరుతూ గత కొద్ది రోజులుగా మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవదిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మిక సిబ్బందికి మండల బిజేపి నాయకులు మద్దతు తెలిపి సంఘీబావం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో పారిశుధ్య కార్మికులు ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సేవలు చేశారని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు ఎనలేని సేవలు అందిస్తున్నారు. తెలిపారు. పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మెలో బాగంగా వారి వేతనాలు పెంచాలని గ్రామ పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ట్రేజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని అంతేకాకుండా ప్రతి ఒక్కరికి నెలకు 21 వేల రూపాయల జీతాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్, మండల ఉపాధ్యాక్షులు అంబటి నర్సింగరావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు ఉకంటి మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రామ్, లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లోపంతో చెక్ డ్యామ్‌ల నిర్మాణం

రామడుగు ప్రభాతవార్త:



ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందని చొప్పదండి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం మండలంలోని వన్నారంలో ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోయిన చెక్ డ్యాములను కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా సత్యం మాట్లాడుతూ అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే చెక్ డ్యామ్ నిర్మాణాన్ని చేశారని దీంతో ప్రజలు అవస్థలు పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చెక్ డ్యామ్ తెగిపోవడంతో రెండు వైపులా ఉన్న పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని రోజులు గడుస్తున్న చెక్ డ్యామ్ తిరిగి నిర్మించకపోవడంతో రాకపోకలు నిలిచి పోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాణ్యతతో కూడిన చెక్‌డ్యామ్‌ను తిరిగి నిర్మించి నీట మునిగిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన నిలబడి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్నారం ఎంపిటిసి జువ్వాజి హరీష్, వార్డు మెంబర్ మహేష్, పైడిపల్లి శ్రీనివాస్, పిండి సత్యనారాయణ, పుల అంజయ్య, పొన్నాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అందరికి ఆదర్శంగా నిలుస్తున్న ఆదర్శ పాఠశాల

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నాగరాజ్ చారిటి కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. అధ్యాపక వృత్తిలో తన వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులకు సహాయం చేయడమే కాకుండా సోషల్ మీడియా ద్వారా పేద విద్యార్థులకు ఆవసరమైన సేవలందించడంలో ముందుంటున్నారు. ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తీసుకొచ్చే విధంగా విద్యార్థుల మనసుల్లో చోటు దక్కించుకుంటున్నారు. తాను బోధిస్తున్న పాఠశాలలో చదువుకుంటున్న 750 మంది విద్యార్థులకు 4వేల విలువైన బెల్ట్‌లను డొనేట్ చేయడంతో మొడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బల్బీర్‌కౌర్ ప్రత్యేకంగా అభినందించారు. తన తోటి సహ ఉపాధ్యాయులందరూ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎల్‌ఓసి

గంగాధర ప్రభాతవార్త:



ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి ద్వారా అందించే ఎల్‌ఓసి పేదలకు అండగా నిలుస్తుందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన ఎ. మహేష్ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి డబ్బులు లేకపోవడంతో రెండు లక్షల యాభై వేల రూపాయాల ఎల్‌ఓసి అందించారు. ఈ సందర్బంగా వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులకు దళితబందు కేటాయించాలి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దళితబందును కేటాయించి ఆదుకోవాలని బిజేపి దళిత మోర్చా అధ్యక్షులు వడ్లూరి సుధాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి డప్పు చప్పుళ్లతో బారీ ర్యాలీగా ఎంపిడిఒ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ సందర్బంగా దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న బిఆర్ఎస్ పార్టీ దళితులపైన దొంగప్రేమ చూపిస్తుందని అన్నారు. అబద్దపు హామీలతో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం దళితులను ఆశల పల్లకివైపు తిప్పుతుందని దళిత ఓట్లను కొల్లగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణశాఖ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, బిజేవైఎం జిల్లా సభ్యులు గుర్రం సమర్, వల్లాజి వెంకటస్వామి, పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్, ముద్దం చందు, చాతర్ల శ్రీనివాస్, కల్లపల్లి శంకరయ్య, వడ్లూరి కాంతయ్య, కొత్తూరి రాజయ్య, కల్లెపెల్లి నర్సయ్య, పెద్దెల్లి లచ్చయ్య, వడ్లూరి లచ్చయ్య, వడ్లూరి భూమయ్య, సంబోజినర్సింగం, వడ్లూరి అంజయ్య, కొత్తూరి మురళి పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అమలవుతున్న రోస్టర్ పాయింట్‌ను శారీరక వికలాంగులకు 10 లోపు మార్చేందుకు తెలంగాణ రాష్ట్ర సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1996ను సవరించాలని సంయుక్తంగా తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల సంఘం వికలాంగుల జాయింట్ ఆక్షన్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.జిల్లా ఏర్పడి సుమారు 6 సంవత్సరాలు అయినా కూడా ఇంత వరకు నిరుద్యోగ దివ్యాంగులకు ఉద్యోగ నియామకాలను చేపట్టలేదు.వెంటనే జిల్లాస్థాయి బ్యాక్లాగ్ ఉద్యోగ నియామకాలను చేపట్టాలని కోరుతున్నారు.అలాగే అర్హులైన దివ్యాంగులకు ప్రతి సంవత్సరం ఎక్కువ మొత్తంలో (5) ట్రై స్కూటీల పంపిణీ,అర్హులైన వారికి స్వయం ఉపాధి కింద రూ.5 లక్షలు అందించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిజిఎ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ,వికలాంగుల జాయింట్ ఆక్షన్ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సైబర్ నేరాలపై విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎఎస్సై ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎఎస్సై మాట్లాడుతూ విద్యార్థులందరూ సైబర్ నేరాలపై అవగాహన కల్గిఉండాలన్నారు. టెలిగ్రామ్స్‌లో వచ్చే మెసేజ్‌లను అర్థం చేసుకుని సమాధానం ఇవ్వాలన్నారు. మొబైల్స్‌లో వచ్చే బ్యాంక్ అకౌంట్‌కు సంబంధించిన ఓటిపిలను అందరితో షేర్ చేసుకోకూడదని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, పిట్ల దాసు, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్ శ్రీనివాస్‌లతో పాటు




## అల్పాహారం పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ క్లబ్ కోశాధికారి మామిడి రాజేష్‌పవార్ జన్మదినం సందర్బంగా చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద అల్పాహారాన్ని ప్రయాణీకులకు, పట్టణ వాసులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా 200 మందికి పైగా అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి దూస రాము, జిల్లా కో ఆర్డినేటర్ వల్లాల క్రిష్ణహరి, పెద్ది లక్ష్మికాంతం, తొడుపునూరి లక్ష్మయ్య, నలుమాచు సుధాకర్, కట్ట చిరంజీవాచారి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

చొప్పదండి ప్రభాతవార్త:



తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఎంపిపి చిలుక రవీందర్ ఐసిడిఎస్‌గంగాధర ప్రాజెక్టు సిడిపిఒ కస్తూరి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్‌లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు ప్రోటీన్లు, కొవ్వు, విటమిన్లు అధికంగా లభిస్తాయని కాన్పు తర్వాత రెండు మూడు రోజులలో వచ్చే ముర్రుపాలు బిడ్డకు తప్పనిసరిగా పట్టించాలని అన్నారు. ముర్రుపాలను రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి తోట కోటేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడి టీచర్, ఆశ కార్యకర్తలు తల్లులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొలిమికుంటలో ఇంటింటికి మొక్కల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొలిమి కుంట గ్రామంలో తెలంగాణ హరితహారంలో భాగంగా ప్రతి ఇంటికి మొక్కలను పంపిణి చేశారు. ఈ మేరకు సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ సింగిల్ విండో ఛైర్మెన్ వెల్మ మల్లారెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో తాము అందించిన ఐదు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. మొక్కల వలన పండ్లు, పూలతో లాభాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట కోటేష్, గ్రామ పంచాయితి కార్యదర్శి ప్రవళిక, సింగిల్ విండో ముఖ్య కార్యనిర్వహణాధికారి కల్లెం తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు సత్తు తిరుపతి, సత్తు పర్శరాములు, సింగిల్ విండో డైరెక్టర్ సత్తు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొలిమికుంట గ్రామాన్ని దత్తత తీసుకున్న క్రిబ్‌కో కంపెని

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామాన్ని క్రిబ్‌కో కంపెని 2022-24 సంవత్సరానికి దత్తత తీసుకుని 30 వేల రూపాయల విలువైన ఫర్నిచర్‌ను సహాకార సంఘానికి అందించారు. ఈ మేరకు క్రిషక్ భారతి కో ఆపరేటివ్ కంపెని, క్రిబ్‌కో కంపెని ఈ మేరకు కొలిమికుంటలో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొనగా సింగిల్ విండో ఛైర్మెన్ వెల్మ మల్లారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించి క్రిబ్‌కో కంపెని వారు ఎరువులు, అదిక దిగుబడులు పొంది తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. క్రిబ్‌కో అనేది సహాకార సంస్థ అని కేవలం నామా మాత్రపు లాభాలతో నడుస్తూ రైతులకు తక్కువ ధరలకు ఎరువులు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి తోట కోటేష్, క్రిబ్‌కో జిల్లా మేనేజర్ ప్రేమ్‌తేజ నాయుడు, సొసైటి డైరెక్టర్ సత్తు నర్సయ్య, సంఘం కార్యనిర్వహక అధికారి కల్లెం తిరుపతి రెడ్డి, పలువురు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ నాయకులతో చీటి ఉమేష్‌రావు సమావేశం

## - శాసన సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ గెలుపుకోసం నాయకులతో సమాలోచనలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని గన్నె పోచమ్మ ఆలయం వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీటి ఉమేష్‌రావు మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ మేరకు త్వరలో శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాలు, సమాలోచనలు చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు చర్చించారు. ఈ సందర్భంగా ఉమేష్‌రావు మాట్లాడుతూ వర్షాల కారణంగా సిరిసిల్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఆస్తి నష్టం జరగడం చాలా బాధాకరమన్నారు. మిషన్ కాకతీయ పేరిట ప్రభుత్వం చెరువులను పునరుద్దరణ చేసిన తీరును ఎండగట్టారు. కొంత వర్షం పడితేనే చెరువు తెగిపోతే ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. మంత్రి కేటిఆర్ వరదల వల్ల నష్టపోయిన బాధితులను పరామర్శించక పోవడం బాధాకరమన్నారు. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి వరదలు వస్తున్న వరదలను మళ్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ విషయంలో మంత్రి కేటిఆర్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. అలాగే గంభీరావుపేట, లింగన్నపేట, నర్మల ప్రాజెక్టు దగ్గర వర్షం ఎక్కువ కురిస్తే కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారి రాకపోకలకు అంతరాయం కలుగుతుందన్నారు. ఇంత ఇబ్బంది కలుగుతున్నా బ్రిడ్జిల కోసం మంత్రి కేటిఆర్ శంకుస్థాపన చేయకపోవడం విడ్డూరమన్నారు. వర్షం వల్ల నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించిన దాఖలాలు



లేవన్నారు. వరదల వల్ల నష్టపోయిన బాధితులను మంత్రి కేటిఆర్ ఆదుకోకుంటే కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఎండగడతామన్నారు. మళ్లీ వరదలు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఎప్పుడూ పోరాడుతుందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, చీటి ఉమేష్‌రావును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు కూతూరు వెంకటరెడ్డి, కటకం రాజశేఖర్, కొత్త రవీందర్, ఎడమల భూపాల్‌రెడ్డి, ఆసరి బాలరాజు యాదవ్, మందాటి తిరుపతి యాదవ్, చుక్క శేఖర్, సురేందర్‌రెడ్డి, ఎగుర్ల ప్రశాంత్, మహిపాల్, మల్లేష్ బాబు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ పాల్గొని మాట్లాడుతూ మహిళలకు మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. అదొక అద్భుతమైన వరం అని, తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం అన్నారు. తల్లిపాలలో బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు కావల్సిన అన్ని పోషకాలు ఉంటాయి అని, డెలివరీ అయిన మూడు రోజుల వరకు తల్లి నుండి వచ్చే ముర్రు పాలు తొలి టీకాలాంటివి అన్నారు. ముర్రుపాలలో వ్యాధి నిరోదక శక్తి పెంపొందుతుందన్నారు. పిల్లలు పుట్టాక ఆరు నెలల వరకు వేరే ఇతర ఆహారాలు ఇవ్వకఉండా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, కొందరు పిల్లలు పట్టాక తల్లిపాలు ఇవ్వకుండా డబ్బా పాలు పట్టిస్తున్నారని ఇది ఏమాత్రం సరికాదన్నారు. తల్లిపాలు తాగితే పిల్లలు



ఎంత బరువు ఉండాలో అంతే ఉంటారని, గర్భవతులు బలమైన పోషకాలు, పాలు, గుడ్లు ఆకుకూరలు తీసుకోవడం ద్వారా పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అరుణ, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

# ఫాజుల్‌నగర్‌లో తల్లిపాల వారోత్సవాలు

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



వేములవాడ మండలం ఫాజుల్‌నగర్ గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ జక్కుల కవిత తిరుపతి, సర్పంచ్ నాగుల వేణులు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా పిల్లలకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్‌లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ జిల్లా కమ్యూనిటీ హాల్‌కు రెండెకరాల స్థలం కేటాయింపు...

## - మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞథలు తెలిపిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య



**తంగళపల్లి, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ కమ్యూనిటీ హాల్ కోసం మంత్రి కేటిఆర్ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ రెండెకరాల స్థలాన్ని కేటాయించి ప్రొసీడింగ్‌ను పూర్తి చేశారు. మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా త్వరలో ముదిరాజ్ సంఘానికి కేటాయించిన రెండెకరాలు స్థలం ప్రొసీడింగ్ కాపీని అందజేస్తారని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య తెలిపారు. ముదిరాజ్ సంఘానికి స్థలాన్ని కేటాయించిన మంత్రి కేటిఆర్, ఇందుకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు కోడి అంతయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# కంటి సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి

## - డాక్టర్ రత్నమాల

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :** కంటి సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ రత్నమాల కోరారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం సీజన్లో వచ్చే కండ్ల కలక కూడా సమస్యలను తెచ్చిపెడుతుందన్నారు. కళ్లు ఎర్రబారిపోయి నీరు రావడం, రాత్రిపూట పూర్తిగా ఊసులతో మూసుకొని పోవడం, ఇసుక పోసినట్లు గరగరలాడుతున్నట్లు అనిపిస్తే డాక్టర్లను సంప్రదించాలన్నారు. ఇంట్లో ఒకరికి ఇలాంటి లక్షణాలు ఉన్నా అందరికీ వస్తుందని తెలిపారు. ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటిని తరచుగా నీటితో కడుక్కోవాలని, వాడిన వస్తువులు వాడొద్దని తెలిపారు. కండ్ల కలక వచ్చిన వ్యక్తులకు దూరంగా ఉండాలని వారు వాడిన వస్తువులు వాడకూడదన్నారు.

# రాజన్నను దర్శించుకున్న నూతన ఆర్డీవో మధుసూదన్

**వేములవాడ, ప్రభాతవార్త :**




వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని నూతన ఆర్డీవో మధుసూదన్ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేములవాడ డివిజన్‌కు బదిలీపై వచ్చిన సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా ఆలయ ఇన్స్‌పెక్టర్ సంకెపల్లి పవన్ శాలువాతో సత్కరించి లడ్డూ ప్రసాదం అందించారు.

# వేములవాడ వార్త

# అగ్రహారం అంజన్న ఆలయంలో హుండీ లెక్కింపు

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



వేములవాడ మండలం అగ్రహారం ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారి హుండీలను బుధవారం లెక్కింపు నిర్వహించారు. హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి 4,81,803 రూపాయల ఆదాయం సమ కూరినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త, ఆలయ ఈవో, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది, సత్యసాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# జడ్పి నిధులతో బోర్‌వెల్‌కు భూమిపూజ

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో జడ్పి నిధులతో మున్నూరు కాపు సంఘానికి మంజూరైన బోర్ మోటారుకు భూమిపూజ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న జడ్పిటిసికి సర్పంచ్ జక్కుల రవీందర్, జక్కుల నాగరాజు, మున్నూరు కాపు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రామ్ లింగారెడ్డి, సర్పంచ్ జక్కుల రవి, ఎంపిటిసి నల్వాల రేణుక జలందర్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మండల యూత్ అధ్యక్షుడు అవదూత మహేందర్, మున్నూరుకాపు సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రొజెక్టర్‌ను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మంత్రి కేటిఆర్ ఆదేశాలతో జడ్పిటిసి పూర్మాని మంజుల లింగారెడ్డి, ఎంపిపి పడగల మానస రాజుల ప్రత్యేక చొరవతో రూ. లక్షా 75 వేలతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రొజెక్టర్‌ను ఏర్పాటు చేయించగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లింగారెడ్డి, సర్పంచ్ జక్కుల రవి, ఎంపిటిసి నల్వాల రేణుక జలంధర్‌రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మండల యూత్ అధ్యక్షుడు అవదూత మహేందర్‌లు ప్రొజెక్టర్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని బిఆర్ఎస్ నాయకులు ఉపాధ్యాయులను కోరారు.



# వరదల్లో నష్టపోయిన రైతులకు రూ25వేలు పరిహారం అందించాలి

## జిల్లా కలెక్టర్‌ను కోరిన బిఆర్ఎస్ నాయకుడు చల్లా

మంథని - ప్రభాతవార్త

భారీ వర్షాలు వరదల మూలంగా మంథని డివిజన్‌లోని వివిధ మండలాల్లో రైతులు దారుణంనగా పంట నష్టపోయారని మరికొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో ఇసుక మేటలు వేశాయని నష్టపోయినన ప్రతి ఎకరాకు ప్రభుత్వం ద్వార రూ.25వేలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు వరదలతో మంథని మండలం నాగెపల్లి గ్రామంలో అనేక ఇండ్లు ఆస్తి నష్టం జరిగిందని డివిజన్‌లోని ఓడేడ్, అడవిశ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, అడవిసోమన్‌పల్లి, గోపాల్‌పూర్, 3చిన్నఓదాల, పెద్దఓదాల, ఆరెంద, స్వర్ణపలి ్ల, ఖాన్‌సాయిపేట, ఖానాపూర్, మంథని ప్రాంతాల్లో పంట పోలాలు తీవ్రంగా నష్టపోయాయని వేలాది ఎకరాల పంటనీటిపాలైదని ఆయన పేర్కొన్నారు. మానేరుతీర గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లో



ఇసుక మేటలు వేశాయని రైతుల పోలాల్లో ఇసుక మేటలను అమ్ముకోవటానికి రైతులకు టిఎస్ఎండిఎస్ ద్వార అనుమతి ఇవ్వాలని దీనితో రైతులకు కొంత ఆర్థికంగా భరోసా కల్పించాలన్నారు. వ్యవసాయ భూముల్లోని పంపుసెట్లు, మోటర్లు కొట్టుకపోయాయని వీటి స్థానంలో రైతులకు నూతన పంపుసెట్టు అందించాలన్నారు. అదేవిధంగ పంటనష్టంతో పటు పాడి పశువుల నష్టంపైన తక్షణమే అధికార బృందాలను పంపించి నివేదిక తీసుకోవాలని కోరారు. ఆయన వెంట రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, ఓడేడ్ సర్పంచ్ బక్కారావు,, ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేశ్, ఓడేడ్ ఉపసర్పంచ్ భాను తదితరులు పాల్గొన్నారు.

## నిధులు వచ్చాక లేఖ రాయటం విడ్డూరం

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న మున్సిపల్ కాంప్లెకు ్స పై అంతస్థు నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు వచ్చినను మళ్లీ మున్సిపల్ కాంప్లెక్సుకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కలెక్టర్‌కు లేఖ రాయటం విడ్డూరమని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్పీ చైర్మన్ విజ్ఞప్తి మేరకు జూన్ మాసంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అధ్యక్షతన సమావేశం నిర్వహించి కాంప్లెకు ్స మొదటి అంతసు ్త నిర్మాణానికి మరమ్మత్తులు చేపట్టటానికి రూ. 35లక్షలు మంజూరు చేయాలని విజ్ఞపి ్త చేశామని ఆయన అన్నారు. జూలై 6న నిధులు విడుదల చేస్తూ ప్రొసిడింగ్స్ వచ్చాయన్నారు. కాగా ఎమ్మెల్యే కాంప్లెక్సు నిర్మాణానికి నిధులు మంజూరు



చేయాలని కలెక్టర్‌ను కోరటం ప్రజలను తప్పు ద్రోవ పట్టించటానికే అని ఆయన పేర్కొన్నారు. మంథని మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే నిధులు ఎక్కడ ఖర్చుచేస్తున్నాడో బహిరంగా తెలుపాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వికె రవి, కాయతి సమ్మయ్య, సత్యనారాయణ, కుర్ర లింగయ్య, కోఅప్షన్ సభ్యుడు యాకూబ్ పాల్గొన్నారు.

## గోపాల్‌పూర్ వరద భాదితులను రక్షించిన మత్సకారులను అభినందించిన కలెక్టర్

మంథని - ప్రభాతవార్త

ఇటీవలి భారీవర్షాలతో ఉప్పొంగిన మానేరు నది మూలంగా వాగులోచిక్కుకున్న 19మందిని రక్షించిన మత్సకారులను జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్ అభినందించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారిని శాలువాలతో సత్కరించి ఒక్కొక్క మత్సకారునికి రూ.5వేల చొప్పున పారితోషికం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో మత్సకారులు విశిష్ట సేవలు అందించారని ప్రాణ నష్టం జరుగకుండా వారు శ్రమించారన్నారు. వరదల సమయంలో విపత్కర సమయంలో తమను తాము రక్షించుకునే విధంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కలి ంచాలన్నారు. భవిష్యత్తులో ఏదైన ప్రమాదం జరిగినా ఎదుర్కొనే విధంగా ప్లానింగ్ చేసుకోవాలన్నారు. మత్సకారులు కాపాడిన ఒక్కొక్క ప్రాణం వెనుక వారి కుటుంబ సభ్యులు ఆనందంతో ఉన్నారని ఆయన మత్సకారులను అభినందించచారు. మానేరు నది నుండి 19 మందిని కాపాడిన మత్సకారులలు ఎం.శ్రీనివాస్, జానుగారి రవి, గడ్డం వెంకటేశ్,



సందిప్‌కుమార్, అరవ సాయి, వంశీల వివరాలు అడిగి తెలుసుకుని వారిని మత ్సకారుల సొసైటీలో సభ్యత ్వం తీసుకోవాలని ఆర్థికంగా బలోపేతం అయే ్యందుకు ప్రభుత్వ పరంగా సహాయం అందించటానికి ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి వైభవ్ గైక్వాడ్, మంథని ఆర్డీవో వి. హనుమ నాయక్, డిఏవో తూము రవిందర్, మంథని తాహసీల్దార్ గిరి ఉన్నారు.

## తాడిచెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గాజర్ల కొమురయ్య గౌడ్ తాడి చెట్టు పై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. కల్లు గీతం కోసం రోజూ వారిలా తాడి చెట్టు ఎక్కిన కొమురయ్య కాలు జారి చెట్టు పై నుంచి కింద పడిపోవడంతో కొమురయ్య కాలుకు తీవ్ర గాయం అయ్యింది. గాయపడిన కొమురయ్యను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాయపడ్డ కొమురయ్యకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని అడవీశ్రీరాంపూర్ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ ప్రభుత్వాన్ని కోరారు.

## స్పందన పాఠశాలలో ఘనంగా గ్రీన్ డే కార్యక్రమం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



స్థానిక స్పందన మోడల్ స్కూల్‌లో బుధవారం పాఠశాల ఆవరణలో యుకేజీ విద్యార్థినీ, విద్యార్థులచే గ్రీన్ డే కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పచ్చని పండ్లు, కూరగాయలు, పక్షులపైన విద్యార్థులకు అవగాహన కల్పించి, వాటి ప్రాముఖ్యత, లాభాలు, ఉపయోగాలు తదితర అంశాలను వివరించారు. పచ్చదనంపై విద్యార్థులు చేసిన స్కిట్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన పలు వినూత్న కార్యక్రమాలతోపాటు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు అంతా గ్రీన్ డ్రెస్‌లో రావడంతో పాఠశాల ఆవరణంలో పచ్చదనం కమ్ముకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రావు, యుకేజీ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సుధారాణి, పద్మ, స్వర్ణలత, సునీత, సురజా, వనిత, అంజలి సునంద, రిజ్వానా, ధనుంజయ తదితరులున్నారు.

మంథని వార్త

## అంగన్‌వాడీ టీచర్లను,హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు అసెంబ్లీ సమావేశాల్లో తీర్మాణం చేసే విధంగా మాట్లడి మాసమస్యలు పరిష్కరించాలని యూనియన్ అద్యక్షులు టేకుమల్ల సమ్మయ్య మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను కోరారు.బధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు వినతి పత్రం అందజేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మీ సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో మాట్లాడుతానని హామి ఇచ్చారు.ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూఅంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,విద్యా అర్హతలను బట్టి ఐసీడీఎస్ తో పాటు ఇతర శాఖల్లో పదోన్నతులు కల్పించాలని,సర్వీస్ సీనీయారిటి ప్రకారం గ్రేడ్ 2సూపర్‌వైజర్‌పరీక్షలకు వెయటేజ్ మార్కులు ఇవ్వాలని,సీనీయారీటీ ప్రకారం ప్రమోషన్లు,వేతనాలు అందిం చాలని,గ్రాట్యుటీ ఇచ్చి రటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని,మినీ అంగన్‌వాడీ సెంటర్లుగా మార్చాలని,అంగన్‌వాడీ సెంటర్లకు పక్క భవనాలు నిర్మించి,త్రాగునీరు,విద్యుత్,మరుగుదొడ్లు,స్టేషనరీ అందించాలని,ప్ర మాదవశాత్తు మరణించినటీచర్లకు,హెల్పర్లకు 10లక్షలరూ పాయి ాలు చెల్లించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్ష,కార్యదర్శులుఎ.రజిత.డి.రజిత,కె.అరుణ,పద్మా,శైలజ,మంజుల,సంద ్యా,రాజాదేవి,కవిత,పద్మా తదితరులు పాల్గోన్నారు.

## రాబోయే ఎన్నికల్లో రసమయి బాలకిషన్ అధిక మెజార్టీతో గెలిపించాలి..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

రాబోయే ఎన్నికల్లో రసమయి బాలకిషన్ ను ముచ్చటగా మూడోసారి అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించి,మంత్రిగా చూడాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.మంలంలోని రేణికుంట గ్రామంలో సీనియర్ దళిత నాయకులు బోయిని కొంరయ్య నివాసంలో మానవొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మానకొండూర్ నియోజకవర్గం ఏర్పడిన అనంతరం రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే అయిన తర్వాతనే చాలా అభివృద్ధి జరిగిందని కొనియాడారు.దళితుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.ఎప్పటికి ముమ్మాటికి మానకొండూర్ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ ఉండాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో దళిత నాయకులు వంతడుపుల సంపత్,తిరుపతి,సంగుపట్ల మల్లేశం,పారునంది జలపతి,కిన్నెర సతీష్,ఉప్పులేటి ఉమారాణి,కాటిక వినోద,కవ్వంపల్లి పద్మా,కుంభం లత,కోయడ మురళి,దుర్గం అశోక్,నగునూరి బాపు,బొర్ర రవీందర్,అసోద శ్రీనివాస్,ఖమ్మం కృష్ణ,శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## భూమి కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్‌కు వినతి

ముత్తారం, ప్రభాతవార్త.




ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి అలుగు ఒర్రె వాగు భూమి కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్ కుమార్‌కు సర్పంచ్ సముద్రాల రమేష్ బుధవారం ఫిర్యాదు చేశారు. గత కొద్ది రోజుల నుంచి ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఆ వ్యక్తి ఆ భూమిలో కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపడుతున్నారని, అయినప్పటికీ అధికారులు ఎవరూ చర్యలు తీసుకోకపోవడం ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి సదరు భూకబ్జాదారుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సామాన్యులకు అందుబాటులో పాలన

## - కాంగ్రెస్ నాయకులు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సామాన్యులకు అందుబాటులో పాలన వస్తుందని కాంగ్రెస్ నాయకులు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీలో భాగంగా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో 2వ డివిజ కార్యక్రమాన్ని రామగుండం పట్టణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత ద్వారా అర్హులైన వృద్ధ, వితంతు, ఒంటరి మహిళలకు



4వేల రూపాయల పెన్షన్‌తోపాటు గ్యాస్ 500 రూపాయలకే ఇస్తామని, అంతేగాకుండా సంక్షేమ ఫలాలు అందుతాయని వివరిస్తూ కరపత్రాలతోపాటు స్వీట్లు పంపిణీ చేస్తూ వారి బాధలను సావదానంగా విన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహా రెడ్డి, ధర్మపురి, లక్ష్మీపతి గౌడ్, వాజీద్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులున్నారు.

# యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి భవన నిర్మాణంకు రూ.20లక్షల మంజూరు

## - నిధులు మంజూరు చేసినందుకు రామగుండం ఎమ్మెల్యేకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి భవన నిర్మాణంకు రూ. 20లక్షల మంజూరు అయ్యాయి. మంగళవారం రాత్రి యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం నూతన కమిటీ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. కాలనీ పద్మశాలి భవన నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు చేసిన పత్రాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నూతన కమిటీకి అందజేశారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్ కుల బాంధవులందరి సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన రామగుండం మున్సిపల్ ఏరియా ప్రధాన కార్యదర్శి ఆడేపు శంకర్, గౌరవ అధ్యక్షులు



మండల సత్యనారాయణకు యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మహిళా అధ్యక్ష, కార్యదర్శులు విజయ చంద్రశేఖర్, కనుకుట్ల మల్లేశ్వరి, నాయకులు బండారి రాయమల్లు, సాంబ శివ రావు, నెల్లి కనకయ్య, కూరపాటి ఓదెలు, సింగం ప్రకాష్, ఉమా మహేష్, కట్కూరి శంకర్, ఆడేపు శ్రీనివాస్, చిందం రాజేందర్, దిడ్డి లక్ష్మణామూర్తి, కుడికాల రమేష్, సత్యనారాయణ, గుండేటి రామక్రిష్ణ, విఠల్, బూర్ల ప్రభాకర్, మెరుగు రాజేశం, క్యాతం శ్రీనివాస్, సంపత్, బూర్ల రజిత, దువ్వస భారతి తదితరులున్నారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## - మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.

గ్రామాల్లోని పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ అన్నారు. పశు సంవర్ధక శాఖ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎనివాస్‌ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులకు గేదెలకు గాలి కుంటు వ్యాధి నివారణ కోసం మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఈ శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో 180 పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, జడ్పిటిసి నాగం కుమార్, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటెరెడ్డి, ఎంపిటిసి దారం కావ్య



బాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, సర్పంచ్ నేతి కుంట జలపతి, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుగులోత్ సుందర్, ఎండి.బాబా, తలారిమణి నర్సయ్య, కొండ లక్ష్మణ్, కొమ్ము రమేష్, సిరికొండ మల్లయ్య, కత్తి శ్రీనివాస్, పోతరాజు నగేష్, నగరం శంకర్, సెక్రటరీ సత్యనారాయణ, పశు వైద్యాధికారి నితిన్ కుమార్ పాడి రైతులున్నారు.

# రుద్రంగి మండల నూతన తహసీల్దార్‌గా సిహెచ్ శ్రీలత

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల తహసీల్దార్‌గా సిహెచ్.శ్రీలత బుధవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వ హించిన బి.భాస్కర్ కరీంనగర్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. జగిత్యాల నుండి సిహెచ్ శ్రీలత బదిలీపై వచ్చి రుద్రంగి తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ మండల లోని భూ సమస్యలు పరిష్కరి ంచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. సిహెచ్ శ్రీలతకు మండల రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# తల్లిపాల వారోత్సవాలు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణం మార్కండేయనగర్‌లో అంగన్వాడీ స్కూల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో ఎల్లయ్య పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యత గురించి తెలిపారు. ప్రతి ఆగస్టు నెలలో 1వ తేదీ నుడి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు జరుపబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గూడూరి లక్ష్మి, మున్సిపల్ వార్డు ఆఫీసర్ పద్మ, అంగన్వాడీ టీచర్ కె.జ్యోతి, ఆశ వైష్ణవి తల్లులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

# టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాలరాజిరెడ్డి జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలను యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏరియా టిబిజికెఎస్ కార్యాలయం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం అయిలి శ్రీనివాస్ మాట్లాడుతూ టిబిజికెఎస్ యూనియన్ అభివృద్ధి పథంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి నడపాలని, ఆయన మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొంగర రవీందర్, మల్లికార్జున్, వెంకన , రంగు శెట్టి వెంకన్న, తోకల సమ్మయ్య, మల్లేశ్వర రావు, గోపాల రావు, దాసరి శ్రీనివాస్, చంద్రమౌళి, చౌడ శ్రీనివాస్, వెంకట రామిరెడ్డి, బేతి చంద్రయ్య, నరేష్, సూర్యశ్యాం తదితరులున్నారు.

# చందుర్తి తహశీల్దార్‌గా శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి తహశీల్దార్‌గా శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన మజీద్ ఎన్నికల బదిలీల్లో భాగంగా నిజామాబాద్ జిల్లాకు బదిలీ కాగా, జగిత్యాల జిల్లా కథలాపూర్ తహశీల్దార్‌గా పని చేస్తున్న శ్రీనివాస్‌ను చందుర్తికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, బుధవారం బాధ్యతలు చేపట్టారు. నూతన తహశీల్దార్ శ్రీనివాస్‌కు ఉప తహశీల్దార్ లీలారాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

# తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తంగళపల్లి, జిల్లెల్ల, చిన్నలింగాపూర్ గ్రామాల్లో గర్భిణీలకు సామూహిక శ్రీమంత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎంపీపీ పడగల మానస హాజరై సాంప్రదాయ పద్ధతిలో గర్భిణీలకు పండ్లు, పూలు, గాజులు, బొట్టుపెట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ కిట్‌తో ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్య రెట్టింపు అయ్యిందన్నారు. గర్భిణీలు పోషకాహారంతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అనిత, మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పూసపల్లి సరస్వతి, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు.

# వేములవాడ డివిజన్ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ డివిజన్ ఆర్డీవోగా మధుసూదన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.నూతనంగా బదిలీపై వేములవాడకు విచ్చేసిన మధుసూదన్‌కు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికిసన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ నెల 5న రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

వేములవాడ, ప్రభాతవార్త

: ఈ నెల 5వ తేదీన రాజన్న ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీలను ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో లెక్కింపు చేపట్టనున్నారు.

# ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్

- మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుండి కూడా సీఎం కేసీఆర్ ఆర్టీసీ ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం మీసేవ కార్యాలయంలో మంత్రి గంగుల కమలాకర్ని ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో కేసీఆర్ రవాణాశాఖ మంత్రిగా పని చేసిన సమయంలో ఉద్యోగుల సమస్యలను ప్రత్యక్షంగా చూశారని, తెలంగాణ వచ్చాక ఆర్టీసీ స్థితిగతులను పూర్తిగా అధ్యయనం చేసి సంస్థను ఒక తోవలో పెట్టి, ఉద్యోగులకు పూర్తి భరోసా ఇచ్చారని అన్నారు. చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా సంస్థను నిలబెట్టి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించారని అన్నారు.కార్మికులు అనే పదాన్ని తీసివేసి ఉద్యోగులుగా వారి గౌరవాన్ని మరింత పెంచారన్నారు. కరోనా



సమయంలోనూ ఆర్టీసీని ఆదుకున్నారని, ఇప్పుడు ఏకంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని ఆనందం వ్యక్తం చేశారు.

# నోటరీ వ్యవసాయేతర భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్వీకరణ

- వ్యవసాయతర నోటరీ భూముల క్రమబద్ధీకరణకు అనుమతిస్తూ ఉత్తర్వులు సంఖ్య 84 జారీ చేసిన ప్రభుత్వం

- ఆగస్టు 1 నుంచి దరఖాస్తులు స్వీకారణ - 3 నెలల్లోగా మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్ ప్రభాతవార్త:** నోటరీ చేసుకున్న వ్యవసాయాతేర భూముల క్రమబద్ధీకరణ కోసం ఆగస్టు 1 నుంచి మూడు నెలల్లోపు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో నోటరితో భూముల లావాదేవీలు జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందని, నిబంధనల ప్రకారం ఆ లావాదేవీలు రిజిస్టర్ కానందున భవిష్యత్తులో లిటిగేషన్స్ వస్తాయని, ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని, కమిటీ పలుమార్లు చర్చించిన తర్వాత ప్రజల సమస్యలు దృష్టిలో ఉంచుకొని తన నివేదికలో నోటరీ భూముల క్రమబద్ధీకరణకు అనుసరించాల్సిన విధానాన్ని సూచించింది. నోటరీ భూములు క్రమబద్ధీకరణపై ప్రభుత్వం ఉత్వర్వుల సంఖ్య 86ను జారీ చేసింది, ఆగస్టు 1 నుంచి మూడు నెలల వరకు మీసేవ కేంద్రాల్లో నోటరీ భూముల క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రభుత్వ ఉత్వర్వుల్లో పేర్కొంది. మీసేవలో దరఖాస్తు చేసే సమయంలో నోటరీ డాక్యుమెంట్లు, లింక్ డాక్యుమెంట్లు, ఆస్తి పన్ను రసీదు, విద్యుత్ బిల్లు రసీదు, నీటి బిల్లు రసీదు, ఇతర ఆధారాలు జతచేసి సమర్పించాలని, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో స్క్రూటినీ జరుగుతుందని, స్క్రూటినీ సమయంలో దరఖాస్తులను కలెక్టర్లు నిషేధించబడ్డ భూముల జాబితా, సాధారణ దరఖాస్తులు రెండు భాగాలుగా విభజిస్తారని, అర్హులైన నోటరీ భూములు అందరికీ క్రమబద్ధీకరణ జరుగుతుందని తెలిపారు. నోటరీ భూముల క్రమబద్ధీకరణ సమయంలో జిల్లా కలెక్టర్ స్టాంప్ డ్యూటీతో సహా కట్టాల్సి ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపూఐ భారం విధించకుండా 125 చదరపు గజాల వరకు నోటరీ భూములకు క్రమబద్ధీకరణకు స్టాంప్ డ్యూటీ పెనాల్టీ రద్దు చేసిందని, 125 గజాల కంటే ఎక్కువ భూమి ఉన్న వారు దరఖాస్తు చేసుకునే సమయానికి ఉన్న స్టాంప్ డ్యూటీ, రూ.5 పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్వర్వు ప్రకారం 3వేల చదరపు గజాల వరకు నోటరీ ద్వారా భూములకు క్రమబద్ధీకరణ దరఖాస్తు చేసుకోవచ్చని, భూముల క్రమబద్ధీకరణ అనంతరం రాష్ట్రంలోనే రిజిస్ట్రేషన్ అధికారుల ఈ డాక్యుమెంట్లను భవిష్యత్తు లావాదేవీల కోసం లింక్ డాక్యుమెంట్లుగా గుర్తించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# వరద సమయంలో ప్రాణాలు కాపాడి విశిష్ట సేవలందించాలి

- గోపాలపురం బాధితుల రక్షణలో సహకరించిన మత్స్య కార్మికులకు అభినందన

- జిల్లా కలెక్టర్ ముజిమ్మల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** వరద ఆపద సమయంలో మత్స్యకారులు విశిష్ట సేవలు అందించారని, జిల్లాలో ప్రాణ నష్టం జరగకుండా కృషి చేశారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజిమ్మల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్లో మంథని మండలం గోపాల్పురం మానేరు వాగు వద్ద చిక్కుకున్న 19 మంది బాధితులను రక్షించడంలో సహకరించిన మత్స్యకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వరద సమయాల్లో, ఇతర విపత్కర సమయాల్లో తమను తాము రక్షించుకునే విధంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని, తమ వద్ద ఉన్న నైపుణ్యతను ఇతరులకు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. ఆపద సమయంలో ఎలా బయట పడాలి అనే దానిపై శిక్షణ అందించాలని, భవిష్యత్లో ఏదైనా ప్రమాదం ఏర్పడితే ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై ప్లానింగ్ చేయాలని, మరలా కలిసి జిల్లాలో రెస్క్యూ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై చర్చిద్దామని కలెక్టర్ తెలిపారు. మంథని మండలం గోపాలపురం గ్రామం మానేరు వాగు వద్ద విశిష్ట సేవలు అందించి 19 మంది ప్రాణాలను కాపాడినందుకు కలెక్టర్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మీరు కాపాడిన ఒక్క ప్రాణం వెనుక వారి కుటుంబ సభ్యుల ఆనందంతో ఉన్నాయని, మీరు చేసి పని గొప్పదని, ఇక ముందు ఇలాంటి



ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండేందుకు, ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండే విధంగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అనంతరం వరద బాధితుల ప్రాణాలను రక్షించడంలో సహకరించిన ఎం.శ్రీనివాస్, జునుగారి రవి, గడ్డం వెంకటేష్, జి.సందీప్ కుమార్, ఆరువ సాయి వంశీ అనే ఐదుగురు మత్స్యకారులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ప్రతి ఒక్కరికి 5వేల రూపాయల చొప్పన చెక్కులను మొత్తం 25వేల రూపాయల పారితోషికం అందించారు. కార్యక్రమంలో డిసిపి వైభవ్ గైక్వాడ్, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమ నాయక్, మంథని ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారి తూము రవీందర్, మంథని ఇన్ఛార్జి తహశీల్దార్ గిరి, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# హోమ్ గార్డులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించుటకు మంత్రి గంగులకు వినతి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న హోంగార్డులను పర్మినెంట్ ఉదోన్యగులుగా చేయాలని కరీంనగర్ మీ సేవా కార్యాలయంలో బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చాలా సందర్భాల్లో హోంగార్డులను కానిస్టేబుల్గా చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో కానిస్టేబుల్తో సమానంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నామని, మాకు కూడా ప్రభుత్వం నుండి లభించే జీవిత బీమా, ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటివి ఏవి హోంగార్డుకు లేకపోవడంతో వారి పదవి విరమణ తర్వాత ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వినతిపత్రంలో వెల్లడించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ ప్రతి విషయాన్ని మానవీయకోణంలో ఆలోచిస్తారని, హోంగార్డు సేవలను గుర్తించి త్వరలో వారికి కూడా గుడ్ న్యూస్ చేప్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతోనే అభివృద్ధి సాధ్యమైంది

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పోరాడి తెచ్చుకున్నామని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతోనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి మండల కేంద్రంలోని కూరగాయలు,మాంసం విక్రయించే వ్యాపారుల సౌకర్యం కోసం రూ.4 కోట్ల నిధులతో నిర్మించిన సమీకృత మార్కెట్ను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషతో కలిసి మంత్రి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడక ముందు స్థానిక చింతామణి చెరువు పందులకు నిలయంగా,దుర్గంధ భరితంగా ఉండేదని,చెరువు పక్కనే కూరగాయలు,మార్కెట్ స్థలంలో కూరగాయలు విక్రయించే వారు,కొనుగోలు చేసేవారు తీవ్ర ఇబ్బందులు పడేవారని పేర్కొన్నారు.అలాంటి చింతామణి చెరువును మినీ ట్యాంక్ బండ్గా తీర్చిదిద్దుకున్నామని,అలాగే కోట్లాది రూపాయల నిధులతో సమీకృత మార్కెట్ నిర్మించడంతో కూరగాయలు,మాంసం విక్రయించే వారికి ఏ కాలంలోనైనా ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని,అన్ని వసతులు ఉండేలా నిర్మించడం జరిగిందని అన్నారు.30 పడకల సౌకర్యం కలిగిన ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకలు ఉండేలా అభివృద్ధి చేయడం జరిగిందని,కిడ్ని బాధితులకు ఇదే ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ అందించే విధంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ధర్మపురి క్షేత్రాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.100 కోట్లు నిధులు మంజూరు చేశారని,వాటితో క్షేత్రాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని,ఇటు నిధులతో మరికొన్ని అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని,దేవస్థానం అభివృద్ధిలో భాగంగా గుడి చుట్టుప్రక్కన స్థలాల సేకరణ విషయంలో అభివృద్ధికి కొంత ఆటంకం ఏర్పడిందని అన్నారు.గతంలో మురికి నీరు గోదావరి నదిలో చేరేదని,దాంతో నదిలో స్నానం ఆచరించాలంటే భక్తులు ఇబ్బందులు పడే వారిని,దాంతో గోదావరి నదిలో మురికి నీరు చేరకుండా రూ.7.5 కోట్లు నిధులతో ప్రత్యేక పైప్లైన్తో నిర్మాణం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు.అంతకుముందు స్థానిక ఇందిరమ్మ కాలనీలో నిర్మించిన బస్తీ దవాఖానా,పశువైద్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్,డిసిఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్రెడ్డి,మున్సిపల్ ఛైర్పర్సన్ సంగి సత్తమ్మ,ఎంపిపి చిట్టిబాబు,ధర్మపురి,బుగ్గారం జెడ్పిటిసి సభ్యులు బత్తిని అరుణ,బాధినేని రాజేంధర్,దేవస్థానం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఇందారపు రామన్న,తదితరులు పాల్గొన్నారు.

# పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కలెక్టర్కు వినతి

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీకి పూర్తి స్థాయి పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కోరుతూ పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్కు సర్పంచ్ సముద్రాల రమేష్ బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. పూర్తి స్థాయి పంచాయతీ కార్యదర్శి లేక గ్రామ పంచాయతీలో పలు పనులు పెండింగ్లో పడుతున్నాయని, దీంతో గ్రామ పంచాయతీకి వివిధ పనులపై వచ్చే ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని కలెక్టర్కు వివరించారు. గత కొంత కాలంగా పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శి లేక అభివృద్ధి పనులకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం రామక్రిష్టాపూర్ (ఇప్పల్లపల్లి)కి పంచాయతీ కార్యదర్శి కొనసాగుతున్న అఖిలకు ఖమ్మంపల్లి పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని తెలిపారు. వెంటనే పూర్తి స్థాయి పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కలెక్టర్ను ఆయన కోరారు.

